
# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం 28 | డిసెంబరు, 2025 | పేజీలు :08


## దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేందుకే కృత్రిమ అవయవాల పంపిణీ



## మాదకద్రవ్యాల ప్రభావాన్ని నియంత్రించాలి

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**ప్రజాపక్షం/మెదక్ :**విద్యార్థులు, యువత భవిష్యత్తుపై మాదకద్రవ్యాల ప్రభావాన్ని నియంత్రించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శనివారం జిల్లాలో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో మాదకద్ర



వ్యాల నియంత్రణపై మెదక్ జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాసరావు, మానసిక వైద్య నిపుణులతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల ఉత్పత్తి, రవాణా, విక్రయం, వినియోగాలను నిరోధించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. మాదకద్రవ్యాలు, గంజాయి ఇతరత్రా మత్తుపదార్థాలు వినియోగించడం వల్ల కలిగే నష్టాలను అర్థమయ్యేలా ర్యాలీలు, వ్యాసరచన, చిత్రలేఖనం, క్లబ్ ఏర్పాట్లు ఇతర వివిధ రకాల పద్ధతుల ద్వారా అవగాహన కల్పించాలని, మానసిక వైద్య నిపుణ


తరువాయి 2వపేజీలో....

## పేదింటి ఆడబిడ్డలకు వరం కల్యాణ లక్ష్మి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గండ్ర

**ప్రజాపక్షం/భూపాలపల్లి :**పేదింటి ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి పథకం వరము లాంటిదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భూపాలపల్లి పట్టణ, భూపాలపల్లి మండలంలోని వివిధ గ్రామాల మొత్తం 146 మంది కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు రూ.1,46,16,936 విలువైన చెక్కులను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర నేతలు



కటంగూరి రామ్ నరసింహా రెడ్డి ఇతర ముఖ్య నేతలతో కలిసి పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద, మధ్య తరగతి కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలు నిరుపేద కుటుంబాలకు వరంగా మారాయని అన్నారు. ఎలాంటి వివక్ష లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందుతుందన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నేరుగా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని, ముఖ్యంగా మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, అప్పం కిషన్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## క్రీడలకు పేదరికం అడ్డుకాదు




## మేడారం మహా జాతర అభివృద్ధి పనులు పూర్తి



## గుప్పుమంటున్న గుడుంబా

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలో గుడుంబా వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా సాగుతుంది.



మండల కేంద్రంలో గుడుంబా అమ్మకాలు జోరుగా సాగుతున్న ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. గుడుంబా తాగి ఎన్నో కుటుంబాలు రోడ్డుపాలు కావడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దాని నిషేధంపై గట్టి చర్యలు చేపట్టింది. కానీ దానిని వ్యాపారంగా చేసుకొని బతుకుతున్న కొందరు రహస్యంగా గుడుంబా తయారు చేస్తూ గ్రామాలకు తరలిస్తున్నారు.

**యథేచ్ఛగా గుడుంబా అమ్మకాలు...**

మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో తండాలలో యథేచ్ఛగా గుడుంబా అమ్మకాలు నిర్వహిస్తున్న ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, ఈ తతాంగమంతా తెలిసిన ఎక్సైజ్ అధికారులు మామూళ్లకు అలవాటు పడి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. మద్యానికి అలవాటు పడ్డ గ్రామాలలోని రోజు వారి కూలీలు తక్కువ ధరకు గుడుంబా లభిస్తుండడంతో వాటిని సేవించి అనారోగ్యం పాలై తమ విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.

**గ్రామాల్లో గుడుంబా అమ్మకాలు అరికట్టాలి**

గ్రామాల్లో గుడుంబా అమ్మకాలను అరికట్టాలని సామాజిక సేవా కార్యకర్త సంపత్ అన్నారు. గుడుంబాకు బానిసై చాలా కుటుంబాలు రోడ్డున పడ్డాయని అన్నారు. అనారోగ్యం పాలై కొంత మంది హాస్పటల్‌లో చూపించుకోలేక మరణించడం జరిగిందని అన్నారు. ఎప్పటికైనా ఎక్సైజ్ అధికారుల అక్రమ గుడుంబా వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

## పట్టణాలు-గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

* దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు * రూ.17 కోట్ల పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

**ప్రజాపక్షం/మహబూబాబాద్:**పట్టణాలు గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయమని దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ అని దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు
రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మహబూబాబాద్ జిల్లాలోని మరిపెడ మండల కేంద్రంలో శనివారం భారత స్వాతంత్ర్య నాయకుడు నూకల రామచంద్రా రెడ్డి స్మారక విగ్రహావిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీ నాయక్, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డి, ఇతర నేతలు, జిల్లా కలెక్టర్



అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యు) కె. అనిల్ కుమార్, ఇంచార్జి ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, భారత స్వాతంత్ర్య నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ మంత్రి నూకల రామచంద్రా రెడ్డి స్మారక కాంస్య విగ్రహాన్ని వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆవిష్కరించి, పూలమాలలు వేశారు.అనంతరం అదే మండలంలో సుమారు 6 కోట్ల 50 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ, బిటి రోడ్లు, వర్షపు నీటి కాలువ, వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద 42.28 లక్షలతో ఏర్పాటు చేసిన మాజీ మంత్రి దివంగత నూకల రామచంద్రా రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.

తరువాయి 2వపేజీలో....

# పట్టణాలు–గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)

పట్టణాలు గ్రామాల అభివృద్ధి ప్రభుత్వం దేయంగా పనిచేస్తూ అన్ని వర్గాల సంక్షేమం కోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా వివిధ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం అన్నారు, మాజీ మంత్రివర్యులు నూకల రామచంద్రా రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించే భాగ్యం కలిగినందుకు గాను మనస్ఫూర్తిగా రాష్ట్ర ప్రభుత్వానికి, ఈ ప్రాంత ప్రజలకు అభినందనలు తెలిపారు. నూకల రామచంద్రా రెడ్డి గురించి చెప్పాలంటే వారి విద్యార్థి దశ నుంచి ఏ రకంగా పోరాటాలు చేశారు. అంచెలంచెలుగా ఒక్కొక్క మెట్టు ఎక్కి ఉన్నతమైన స్థానాన్ని ఎక్కారు అనేది గత స్మృతుల్ని జరిగిన సంఘటనలను స్మరించుకుంటూ వారి వ్యక్తిత్వాన్ని, వారు పడ్డ కష్టాన్ని, వారు ప్రజల పట్ల చూపించిన ప్రేమ, అభిమానం, ఆత్మీయత విశ్వసనీయతను ఎలా చూపించారు, రాజకీయాలంటే ఇలా కూడా చేయొచ్చనేది ఈరోజు వేదిక మీద ఉన్న ప్రముఖులందరూ గుర్తు చేసుకోవడం చాలా గొప్ప విషయమన్నారు. భూస్వామిగా వారి నడవడికలో ఎక్కడా చూపించకుండా రాజకీయాల్లో నాలుగు పర్యాయాలు శాసనసభ్యులుగా, ప్రతి ముఖ్యమంత్రి కేబినెట్లో మంత్రిగా ప్రధానమైన పాత్రను పోషించిన వారి ఆస్తుల్ని కాపాడుకోవడం కోసం కాకుండా వారి ఆస్తుల్ని సంరక్షించుకోవడం కోసం కాకుండా చట్టం అనేది భవిష్యత్తు కాలానికి ఉపయోగపడాలని రెవెన్యూ చట్టంలో అనేక సంస్కరణలు తేవడమే కాకుండా గిరిజన ప్రాంతమైన ఈ ప్రాంత ప్రజలకి ముఖ్యంగా లంబాడి సోదరులకి ఉపయోగపడే అనేక చట్టాలతో పాటు చివరికి లంబాడీ కులాన్ని కూడా ఎస్టీ జాబితాలో కావాలని ఆనాటి కేబినెట్లో కొట్లాడి ఒప్పించి దాన్ని ఎస్టీలకు తీసుకువచ్చిన మహానుభావుడు నూకల రామచంద్రా రెడ్డి అని అన్నారు. ఇలా ప్రతి అంశంలో ప్రతి కార్యక్రమంలో తనదైన మార్పుని చూపిస్తూ అంచెలంచెలుగా ఎదిగి ప్రముఖులతో వారికి ఉన్న సాన్నిహిత్యం చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రితో, సహచర మంత్రులతో సంప్రదించి నూకల రామచంద్రా రెడ్డి పేరు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా గుర్తుండిపోయేలా చేస్తా అని అన్నారు. వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని, వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అనంతరం ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీ నాయక్, దివంగత నూకల రామచంద్రా రెడ్డి మనవరాలు రాధిక రెడ్డి, మాజీ ఎంపీ వినోద్ కుమార్, మాజీ ఎంపీ సీతారాం నాయక్, ఎంఎల్సీ తకేళ్ళపల్లి రవీందర్ రావు, ఎంఎల్సీ బస్వరాజు సారయ్య, ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డి, ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రు నాయక్, డీసీసీ అధ్యక్షుడు భారత్ చందర్ రెడ్డి, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, మాజీ ఎంపీ రామసహాయం సురేందర్ రెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యలు మాట్లాడుతూ దివంగత నూకల రామచంద్రా రెడ్డి సేవలను ఎంతగానో కొనియాడారు.తదనంతరం డోర్నకల్ మండల కేంద్రంలో ట్యాంక్ బండ్ రెండు కోట్లు, బీటీ రోడ్డు డ్రైనేజ్ పనులకు ఎనిమిది కోట్ల విలువగల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. 50 లక్షలతో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను ప్రారంభించారు. అదే విధంగా మున్సిపల్ పరిధిలో చెత్త సేకరణ కోసం స్వచ్ఛ ఆటోలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, మరిపెడ, డోర్నకల్ మున్సిపల్ కమిషనర్లు, అన్ని విభాగాల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వార్డు మెంబర్‌గా ఫొటోగ్రాఫర్‌కు సన్మానం



ప్రజాపక్షం/పాలకుర్తి: మండలంలోని గూడూరు గ్రామంలో జరిగిన పంచాయితీ ఎన్నికలలో ఫొటోగ్రాఫర్ గూడూరు 11వ వార్డు మెంబర్‌గా గుగ్గిళ్ల సురేష్ గెలుపొందడంతో శనివారం మండల ఫోటోగ్రాఫర్స్ ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు రాము, కార్యదర్శి రాజు, నాయకులు శ్రీనివాస్, బాబు, సంజయ్, ప్రదీప్, శ్రీనివాస్, సంతోష్, శ్రీకాంత్, రమేష్, అశోక్, మహేష్, శ్రీకాంత్, నాగేష్, నాగరాజు, నాగరాజు, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాపక్షం/జనగామ టౌన్: ఈనెల 28న (నేడు) కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరుగుతుందని డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి ఒక ప్రకటనలో తెలిపారు. నేడు కలెక్టరేట్ ఎదురుగా జరిగే ఈ కార్యక్రమానికి ఎంపీ, ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జిలు పాల్గొంటారని కావున పీసీసీ సభ్యులు, రాష్ట్ర నాయకులు, డీసీసీ కమిటీ, మండల, పట్టణ, బ్లాక్ అధ్యక్షులు, గ్రంథాలయ చైర్మన్, తదితర ముఖ్య నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## యూరియా బుకింగ్ యాప్ వినియోగంలో ముందంజ

అదనపు కలెక్టర్ బెన్షా లోమ్

ప్రజాపక్షం/జనగామ టౌన్: యూరియా బుకింగ్ యాప్ ద్వారా రైతులకు సులభంగా పారదర్శకంగా అవసరానికి అనుగుణంగా యూరియా పంపిణీ జరుగుతుందని, యూరియా బుకింగ్ యాప్ వినియోగంలో జిల్లా రైతులు ముందంజలో ఉన్నారని అదనపు కలెక్టర్ బెన్షా లోమ్ అన్నారు. శనివారం ఆయన జిల్లా వ్యవసాయాధికారి అంబిక సోనితో కలిసి జనగామ, లింగాలఘనపురం మండలాలలోని అగ్రోస్ రైతు సేవా కేంద్రాలను సందర్శించి మాట్లాడారు.

**సమాచార హక్కుచట్టంతో పాలనలో పారదర్శకత....అదనపు కలెక్టర్**

సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) 2005, ద్వారా పౌరులకు ప్రభుత్వ సంస్థల నుండి సమాచారం పొందే హక్కును కలిగిందని తద్వారా పాలనలో పారదర్శకత, జవాబుదారితనం పెరుగుతుందని అదనపు కలెక్టర్ బెన్షా లోమ్ అన్నారు. కలెక్టరేట్‌లో కాన్ఫరెన్స్ హాల్‌లో ఆర్టీఐ చట్టంమీద అధికారులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అధికారులకు ఆర్టీఐ చట్టం మీద పూర్తి అవగాహన తప్పనిసరి అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ మేనేజర్ కుమారస్వామి, ట్రైనర్ మోహన్ కృష్ణ, కో ఆర్డినేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల ప్రభావాన్ని నియంత్రించాలి

(మొదటి పేజీతరువాయి)

ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాలపై విద్యార్థులకు వివరించాలని, మాదకద్రవ్యాల నియంత్రణలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని, విద్యార్థుల అసాధారణ ప్రవర్తనను పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో డ్రగ్స్ రిహాబిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, బాధితులకు సేవలు అందించడం జరుగుతుందని, ఇన్ పేషెంట్ సేవలకు కావలసిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. మందుల దుకాణాలు, ఆసుపత్రులలో అందించే గుర్తించిన ప్రత్యేకమైన డ్రగ్స్ పై రిజిస్టర్ నిర్వహించాలని, వైద్యుల సూచన మేరకు మాత్రమే మందులు విక్రయించాలని, మత్తు మందుల విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మెడికల్, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఐ.టి.ఐ., జూనియర్, డిగ్రీ కళాశాలలలో మాదకద్రవ్యాలు, మద్యం వినియోగం వలన కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థినీ, విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించాలని, గురుకులాలు, వసతిగృహాలు, అన్ని విద్యా సంస్థలలో ప్రహరీ, కారిడార్లు, పరిసరాలు స్పష్టంగా కనిపించే విధంగా సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.

బెల్ట్ షాపులు, గుడుంబా స్థావరాలపై పోలీసులు, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని, అకస్మాత్తుగా కార్డన్ సెర్చ్ కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. చట్ట విరుద్ధంగా మద్యం, గంజాయి, సిగరెట్లను విక్రయించే లైసెన్స్ లేని దుకాణాలను సీజ్ చేయాలని తెలిపారు. మాదకద్రవ్యాల నియంత్రణలో అధికార యంత్రాంగం సమిష్టిగా పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

లేబర్ కోడులు, విద్యుత్, విబిజి రాంజీ, విత్తన చట్టాలను వెనక్కితీసుకోవాలి




ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : కేంద్ర ప్రభుత్వం తెచ్చిన రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ,2025 విద్యుత్తు బిల్లు, విత్తన సవరణ చట్టం వీబీ జి రామ్ జీ స్కీము, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ, వ్యవసాయ కార్మిక, అఖిల భారత కిసాన్ సభ హనుమకొండ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో శనివారం నక్కలగుట్ట లోని కాళోజి విగ్రహం వద్ద గంటపాటు నిరసన ధర్నా చేశారు. అనంతరం కాళోజీ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఇక్కడ జరిగిన సభకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి ఎం చుక్కయ్య మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ.. నాలుగు నల్ల లేబర్ కోడ్లను తీసుకువచ్చి కనీస హక్కులు లేకుండా చేస్తోందని మండిపడ్డారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ, పేదలకు తీవ్ర అన్యాయం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చట్టాలు రద్దయ్యే వరకు రైతు ఉద్యమ స్ఫూర్తితో దేశవ్యాప్తంగా కార్మిక, కర్షక, వ్యవసాయ కూలీలు సంయుక్తంగా పోరాడాలని పిలుపునిచ్చారు.కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తోందని, రాముడు పేరుతో రాజకీయాలు చేస్తూ పేద ప్రజల నోట్లో మట్టి కొట్టే విధానాలను తీసుకొస్తున్నదని,ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, జీ రామ్ జీ స్కీమును రద్దు చేయాలని విత్తన సవరణ చట్టము, 2025 విద్యుత్ సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని,బిల్లులను వ్యతిరేకించకపోతే దేశంలో ఉన్న పేద, బడుగు బలహీన వర్గాలు, కార్మికులు, కర్షకులకు రాబోయే కాలంలో తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఈ ప్రమాద కరమైన బిల్లులకు వ్యతిరేకంగా అందరూ ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని రమేష్, చుక్కయ్య పిలుపునిచ్చారు.ఈ బిల్లులకు వ్యతిరేకంగా గ్రామపంచా యతీల్లో రాష్ట్రంలో గెలిచిన మెజార్టీ కాంగ్రెస్ సర్పంచులతో సీఎం రేవంత్ రెడ్డి తీర్మానం చేయించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు టీ ఉప్పలయ్య, ఆఫీస్ బేరర్స్ బొట్ల చక్రపాణి, మెట్టు రవి, బొల్లారపు సంపత్, బి మహేష్, ఎన్ రజిత, సంగాల మొగిలి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వేలు రజిత, అనిఫా, ఏ రమ, శ్యామ్, మంద మల్లేశం, కారు ఉపేందర్,బాబు లతోపాటు కార్మికులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజాపక్షం/జఫర్‌గడ్: మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన రవి కుటుంబానికి గ్రామ (వాలీబాల్) తరుపు రూ.20వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పిట్టల నాగరాజు, ఉపాధ్యక్షులు మల్లన్న, యూత్ సభ్యులు, తదితరులున్నారు.

## విబిజి రామ్ జి నూతన బిల్లును వెంటనే రద్దు చేయాలి

ప్రజాపక్షం/జఫర్‌గడ్: దేశంలో అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం విబిజి రామ్‌జి నూతన బిల్లును మార్చిందని వెంటనే ఈ బిల్లును రద్దు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రావర్తి సోమయ్య డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సుమన్‌కు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2005లో ప్రారంభించిన ఎంఎన్ఆర్ఈజీపీ పథకంను బీజేపీ అధికారంలోకి వచ్చిన నుండి చట్టాన్ని నీరుగార్చేందుకు చూసిందన్నారు.వెంటనే కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన విబిజి రామ్‌జి బిల్లును ఉపసంహరించుకుని మహత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని తిరిగి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు రాజు, సుధాకర్, నరసింగం, రవి, చిరంజీవి, శేఖర్, రేణుక, రాజు, బాషు, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పుగల్ సర్పంచ్‌కు కాంగ్రెస్ నాయకుల సన్మానం

ప్రజాపక్షం/జఫర్‌గడ్: ఇటీవల జరిగిన గ్రామ పంచాయతి ఎన్నికలలో ఉప్పుగల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్‌గా భారీ మెజార్టీతో గెలుపొందిన కొడారి సాంబరాజుకు సీనియర్ కాంగ్రెస్ నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు చిట్టి మల్ల కృష్ణమూర్తి, నాయకులు బాబు, శివయ్య, మహ్మద్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## జీవాలకు నట్టల నివారణ మందు



ప్రజాపక్షం/దేవరుప్పుల: మండలంలోని చిన్నమడూర్ గ్రామంలో పశువైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మైదం జోగేశ్వర్ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి వెంకటేశ్వర్లు, నాయకులు నర్సయ్య, వీరయ్య, యాదయ్య, బాలనర్సయ్య, యాదగిరి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ కంటే ఫార్మాసిస్ట్ మరింత బాధ్యతాయుతుడు

## అరబిందో ఫార్మా డైరెక్టర్ ఎం. మదన్ మోహన్ రెడ్డి



**ప్రజాపక్షం/హనుమకొండ :** "డాక్టర్ కంటే ఫార్మాసిస్ట్ మరింత బాధ్యతయుతుడు" అని హైదరాబాద్ అరబిందో ఫార్మా డైరెక్టర్ ఏం. మదన్ మోహన్ రెడ్డి అన్నారు. డిసెంబర్ 27,28 తేదీల, హనుమకొండ బాలసముద్రం లోని కాళోజీ కళాక్షేత్రం లో జరుగుతున్న కాకతీయ విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాల గోల్డెన్ జూబిలీ ముగింపు సమావేశాల మొదటి రోజు ముఖ్య అతిధిగా విచ్చేసి, అధ్యాపకులు, పూర్వపు విద్యార్థులు, విశ్రాంత ఉద్యోగులు, విద్యార్థులు, పరిశోధకులను ఉద్దేశించి ప్రసంగించారు. గొప్ప కళాశాల అంటే బిల్డింగ్ లు, వసతులు కాదని, అక్కడ అధ్యాపకులు చేసే బోధన, విద్యార్థిలో కలిగించే ఆసక్తి, సృజన తోడ్పాటు అన్నారు. ఫార్మసీ కళాశాల లాంటి పరిశోధనాలయాలలో నాణ్యతా, భద్రత, విలువలు మాత్రమే గీటు రాయి అన్నారు. ఫార్మసిస్ట్ అంటే డాక్టర్ కంటే ఎక్కువ అన్నారు. రోగి ని రక్షించే మందుల ను అందించేది ఫార్మసిస్ట్ అన్నారు. కాకతీయ యూనివర్సిటీ గొప్ప విశ్వవిద్యాలయం అని కొనియాడారు. ఫార్మసీ విభాగ పరిశోధనలను అబినందించారు. విశ్వవిద్యాలయ ఫార్మసీ విభాగానికి గొప్ప పునాదులు వేసిన మొదటి తరం అధ్యాపకులు, కొనసాగిస్తున్న ప్రస్తుత అధ్యాపక వర్గం గొప్పది అన్నారు. ఫార్మసీ రంగం లో చాలా గొప్ప అవకాశకలు ఉన్నాయి అని విద్యార్థులకు తెలిపారు.అరబిందో సంస్థ చాలా తక్కువ మూలధనంతో, కెమిస్ట్ గా ఉత్పత్తి ధారునిగా నేడు ప్రపంచ స్థాయి సంస్థ గా అవతరించిన విధానం, నాణ్యతా ప్రమాణాలు వివరించారు.విద్యార్థి కి పుస్తకాలు మాత్రమే కాదు జీవిత అనుభవాలు కూడా అవసరమే అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయ ఫార్మసీ విద్యార్థులు దేశం లోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించ బడ్డారని అన్నారు. ఆమెరికా లోని ప్రతి 10 ప్రిస్క్రిప్టివ్ లలో ఒకటి అరబిందో ది ఒకటి ఉంటుందని అన్నారు. ప్రపంచం లోనే భారత ఫార్మా రంగం చాలా గొప్పది అన్నారు.2034 వరకు ప్రస్తుత పేటెంట్ లు కాలం చెల్లుతాయని, జెనెరిక్ ఔషధాలు ప్రధాన భూమిక వహిస్తాయి అన్నారు. చైనా, యరోప్ దేశాలకు దీటుగా, సరసమైన ధరలో ఇవ్వటం లో ముందు వరుస లో భారత దేశం నిలుస్తుంది అన్నారు. సబ్జెక్టు ఒక్కటే కాదు, ఇండస్ట్రి అనుభవం, ఎగ్జిబిషన్ లు, క్వాలిటి చెక్ లు, ఉత్పత్తి యూనిట్ లు దర్శించాలని, శ్రమ పెట్టాలని, సానుకూల దృక్పదం తో ఉండాలన్నారు. విశ్వవిద్యాలయ ఫార్మసీ విద్యార్థులకు అవకాశలు ఇస్తాం అని, వారికి ఇంటర్న్ షిప్, ట్రైనింగ్ ఇవ్వటానికి సిద్దంగా ఉన్నం అన్నారు. రానున్న 50 సమవత్సరాలల్లో విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాల ఇండస్ట్రీ తో అనుసంధానం, ఎక్సలెన్స్ దీశగా అడుగులు వేయాలి అన్నారు. ఈ కార్యక్రమం లో దేశ విదేశాల నుంచి 1000 కి పైగా పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన తో సభ ప్రారంభం కాగా ఎంతో మంది పరిశోదకా విద్యార్థులు, ప్రముఖ కంపనీ ల వ్యవస్థాపకులు, అధ్యాపకులు, అధికారులు పాల్గొన్నారు.గోల్డెన్ జూబిలీ అలుమనీ డైరెక్టరి ని ఆవిష్కరించారు.డాక్టర్ రమణ కుమారి, డాక్టర్ ఏ. రామ కిషన్, డాక్టర్ జి. రామ్ ధన్, పలువురు విశ్రాంత ఆచార్యలు, బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండలకేంద్రంలోని ఆర్యవైశ్య భవన్ వద్ద నూతనంగా గెలుపొందిన సర్పంచ్,ఉప సర్పంచ్‌లను ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చిటికేసి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సాన్మనించారు.ఈ సందర్భంగా సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్,ఉప సర్పంచ్ తుంగల శ్రీజ సంతోష్‌లకు శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు నర్సెన కృష్ణమూర్తి,ప్రధాన కార్యదర్శి మనోజ్,కోశాధికారి ఇమ్మడి జగదీశ్వర్, సహాయ కార్యదర్శి కలికోట మహేష్,వరప్రసాద్, చక్రధర్,సిరిపురం శ్రీనివాస్‌తో పాటు ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

# పిడిఎస్‌యు తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభను జయప్రదం చేయాలి

## పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు గుర్రం అజయ్



**ప్రజాపక్షం/ నర్సంపేట :** పిడిఎస్‌యు తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభను జయప్రదం చేయాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు గుర్రం అజయ్ పిలుపునిచ్చారు. జనవరి 5,6,7 తేదీలలో వరంగల్ జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే పిడిఎస్‌యు రాష్ట్ర 23వ మహాసభల గోడ పత్రికలను శనివారం ఎస్‌టి బాలుర కాలేజ్ హాస్టల్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గుర్రం అజయ్ మాట్లాడుతూ ఈ దేశంలో అనేక విద్యా వ్యతిరేక విధానాలు ముందుకు వస్తున్నాయని యుజిసి నూతన విధానాలు వలన యూనివర్సిటీలు స్వయం ప్రతిపత్తిని కోల్పోతున్నాయని, విసిగా వ్యాపార వ్యక్తులు కూడా ఉండవచ్చు అనే అంశం యూనివర్సిటీలను వ్యాపార కేంద్రంగా మార్చేలా ఉన్నాయని అంతే గాక యూనివర్సిటీలలో కార్పొరేట్ పెట్టుబడిదారులు రాజకీయ నాయకులు ప్రవేశిస్తున్నారని అన్నారు. నూతన విద్యా విధానం 2020 కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చి విద్యార్థి పాఠ్య పుస్తకాలలో మతపరమైన , అంశాలను ప్రవేశపెడుతున్నదని ఈరోజు బెనారస్ లాంటి యూనివర్సిటీలలో జ్యోతిష్యము, కర్మ సిద్ధాంతాన్ని, భూత వైద్యము ప్రవేశపెడుతుందని అన్నారు. కర్ణాటకలో డార్విన్ పాఠ్యాంశాన్ని తీసేస్తున్నాయని శాస్త్రీయ విద్యా విధానం కలిగి ఉండవలసినటువంటి యూనివర్సిటీలు ఈరోజు మత కల్లోలాలకు కేంద్రంగా మారుస్తున్నారన్నారు. జార్జి రెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ లను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. శాస్త్రీయమైన విద్య సాధనకై పోరాడవలసిన బాధ్యత ప్రతి విద్యార్థి పై ఉన్నదన్నారు. రాష్ట్రంలో రేవంత్ సర్కార్ పేదలకు విద్యార్థులు విద్యను దూరం చేసే కుట్రను చేస్తున్నారని అందులో భాగంగానే బడ్జెట్లో విద్యారంగానికి తక్కువ శాతం కేటాయిస్తున్నారని అంతే కాకుండా విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రీఎంబర్స్మెంట్ విడుదల చేయకుండా అనేకమైన ఇబ్బందులు పెడుతున్నారని, ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలు రాష్ట్రంలో 18 వేల పైచినుకు మూతపడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు కార్యకర్తలు సుభాష్ చంద్ర బోస్, రాకేష్ చింటు, భస్కర్, చరణ్, వినయ్, ప్రశాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌లకు ఘన సన్మానం



**ప్రజాపక్షం/ మహాదేవపూర్:** మండలకేంద్రం లోని సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్ నివాసంలో శనివారం రాష్ట్ర టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ శ్రీనుబాబు సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్,తుంగల శ్రీజ సంతోష్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సర్కరించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రందాలయచైర్మెన్ కోట రాజబాబు,వార్డు సభ్యులు అస్రార్ ఖురేషి,నయూమొద్దీన్,రాజమౌళి,హరీష్,గడ్డం స్వామి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి అశోక్‌ది నిరంతర కృషి

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** పుట్టిపెరిగిన గ్రామాని అభివృద్ధి చేసే దిశగా కట్కం అశోక్ నిరంతరం కృషి చేస్తున్నరు. జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలం బెగ్లూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు అశోక్ దృఢమైన సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చి గత రెండు దశాబ్దాలుగా ఎలాంటి రాజకీయ పదవులు లేకున్నా గ్రామాభివృద్ధికి ఆయన చేస్తున్న నిరంతర కృషి నేడు గ్రామ ప్రజల దశాబ్దాల కల నెరవేరేలా చేసింది.ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ఒక్కొక్కటిగా ప్రజల అవసరాలు తీరుస్తూ ప్రజల్లో ఉంటూ గ్రామ ప్రజల కోసం ఆయన చేస్తున్న నిరంతర కృషి ఫలితంగా ప్రజా నాయకునిగా ఆదరణ లభిస్తుందని ప్రజల్లో చర్చలు సాగుతున్నాయి.ఎన్నికల్లో కాంగ్రేస్ అభ్యర్థిని సర్పంచ్‌గా గెలిపిస్తే రాష్ట్ర ఐటి, పరిశ్రమ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సహాకారంతో గ్రామాభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రేస అభ్యర్థి సర్పంచ్ గా విజయం సాధించిన సర్పంచ్ ఆకుల రాజయ్య,వార్డు సభ్యులతో కలిసి గ్రామంలోని ప్రతీ కుటుంబాన్ని కలుస్తూ తమ కృషికి ఫలితంగా గ్రామ ప్రజల సహాకారంతో విజయం సాధించామంటూ ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపడం అశోక్ ను ప్రజా నాయకునిగా నిలబెడుతుండడం విశేషం. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు గ్రామంలో ప్రజలకు నీటి సౌ కర్యం కల్పిస్తూ బోరు వేయించడం,రాష్ట్ర మత్రిశ్రీధర్ బాబు సహాకారంతో గ్రామం నుండి గోదావరివరకు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసేలా కృషి చేయడంతో తనకు తానే సాటి అంటూ ప్రజలతో కొనియాడబడడం అశోకునికే సాధ్యమైందంటూ గ్రామ ప్రజల్లో చర్చలు సాగుతున్నాయి,ఇదిలా ఉంటే తన మన బేధం లేకుండా ప్రజలతో మమేకమై నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడంతో రాబోయో రోజుల్లో జిల్లా,మండల స్థాయి ప్రజా ప్రతినిధిగా నిలబెట్టడంలో సందేహం లేదనే అభిప్రాయాలు వ్యక్తమౌతున్నాయి.

# ఇందిరమ్మ చీరల పంపిణీ



**ప్రజాపక్షం/నెక్కొండ:** మండలంలోని నక్కలగుట్ట తండా తెలంగాణ ప్రభుత్వం మహిళా సంక్షేమం, సాధికారతకు పెద్దపీట వేస్తున్న నేపథ్యంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక ఇందిరమ్మ చీరల పథకం క్రింద నక్కలగుట్ట తండ గ్రామంలో మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బానోత్ రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మహిళలకు గౌరవం, భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, మహిళల అభివృద్ధితోనే సమాజం ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ శ్రీనివాస్ నాయక్, వెలుగు సిసి రవీందర్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంచేశారు. మహిళలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# పిహెచ్‌సిని ఆకస్మిక తనిఖీ

## జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డా.అప్పయ్య



**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంను శనివారం హనుమకొండ జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డా.అప్పయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా పిహెచ్‌సికి సంబంధించిన అటెండెన్స్ రిజిస్టర్‌తో పాటుగా ఇతర రికార్డులను పరిశీలించి,పేషెంట్లపట్ల వైద్యసిబ్బంది ప్రవర్తనను పరిశీలించి పేషెంట్లకు చికిత్స చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బుధవారం, శనివారం జరిగే యుఐపిసెషన్ ద్వారా చిన్నపిల్లలకు టీకాలు వేయించాలి, ఎల్‌సిడిసి (కుష్టు వ్యాధి గ్రస్తుల సర్వే వివరాలు వారికి అందిస్తున్న చికిత్స గూర్చి అడిగి తెలుసుకున్నారు. వేలేరు మండలం మారుమూల ప్రాంతం ఈ ప్రాతంతలో గిరిజనులు అత్యధికంగా ఉన్నారు. కనుక వైద్యసిబ్బంది సమయ పాలన పాటిస్తూ కలిసి మెలిసి సక్రమంగా విధులు నిర్వహిస్తూ వైద్య సేవలు అందించాలని సిబ్బంది విధుల పట్ల పేషెంట్ల పట్ల అలసత్వం వహించినా,విధుల పట్లసమయ పాలన పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతోందని బాధ్యతాయుతంగా విధులు సక్రమంగా నిర్వహించి పిహెచ్‌సికి వైద్యఆరోగ్యశాఖకు మంచిపేరు తీసుకురావాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డా,నవీన్‌కుమార్,డా, మమత, హెల్త్ సూపర్‌వైజర్ కుమారస్వామి, పాల్గొన్నారు.

# ప్రజల మన్ననలు పొందేలా పనిచేయాలి



**ప్రజాపక్షం/టేకుమట్ల :** గ్రామ పంచాయితీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్,పాలకవర్గ సభ్యులుగా మండలంలోని దుబ్యాల గ్రామ సర్పంచ్ సంగి అంజలి శనివారం బాధ్యతలు స్వీకరించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరై సర్పంచ్,ఉప సర్పంచ్,పాలకవర్గ సభ్యులకు సన్మానం చేశారు అనంతరం వారు మాట్లాడుతూ బాధ్యతలు స్వీకరించిన వారు రాజకీయలకు అతీతంగా పనిచేసి గ్రామం అభివృద్ధికి పాటుపడి ప్రజల మన్ననలు పొందేలా పనిచేయాలని ఎమ్మెల్యే గండ్ర అన్నారు. ప్రజలిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని గ్రామం అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొటగిరి సతీష్ గౌడ్,మాజీ జెడ్పిటిసి పులి తిరుపతి రెడ్డి,జిల్లా నాయకులు దొంతుల శ్రీనివాస్,సర్పంచ్‌లు నాంపెల్లి వీరేషం, అంబాల కిరణ్, మారం రచన శ్రీకాంత్,ఇసంపెల్లి హారికపాల్గొన్నారు.

# ఓటమి చెందిన కాంగ్రెస్ అభ్యర్థులకు అండగా నిలుస్తాం : రంజిత్‌రెడ్డి

**ప్రజాపక్షం/నెక్కొండ:**నెక్కొండ మండలంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసి ఓటమిపాలైన అభ్యర్థులు, కార్యకర్తలకు పార్టీ సంపూర్ణంగా అండగా ఉంటుందని పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డి ఎల్లప్పుడూ కాంగ్రెస్ శ్రేణులకు సహకారం అందిస్తారని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం నెక్కొండ మండలంలోని ముదిగొండ, సీతారాంపురం, సూరిపల్లి గ్రామాలలో పర్యటించిన రంజిత్‌రెడ్డి, సీతారాంపురం సర్పంచ్ అభ్యర్తిగా పోటీ చేసినన కట్కూరి కొండల్‌రెడ్డి, సూరిపల్లి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేఉసిన మాదాటి శారద శ్రీనివాస్‌లతో పాటు ఆయా గ్రామాల వార్డు సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, ప్రజాసేవే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు. పార్టీ



కోసం శ్రమించిన ప్రతి కార్యకర్తను గుర్తించి, భవిష్యత్తులో వారికి తగిన ప్రాధాన్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, మైనార్టీ సెల్ నాయకుడు ఎండి అన్వర్ పాషాతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూక్య ధనుష్‌నను అభినందించిన మాజీ మంత్రి



**ప్రజాపక్షం/ రాయ-పర్తి:**రాయపర్తి మండలంలోని పన్యా నాయక్ తండాకు చెందిన బిఆర్‌ఎస్ నాయకురాలు భూక్య వసంత భాస్కర్ కుమారుడు భూక్య ధనుష్ అండర్ 20 స్టేట్, నేషనల్ కబడ్డీ పోటీ లో గోల్డ్ మెడల్ గెలిచి 2026లో ఇండోనేషియాలో జరిగే ఇంటర్నేషనల్ కబడ్డీ లీగ్‌లో అవకాశం సాధించాడు. ధనుష్‌ను శనివారం హన్మకొండలోని తన నివాసంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శాలువాతో సన్మానించి అభినందించారు.

## ఒసిల సింహగర్జన బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/రాయపర్తి:** జనవరి 11న హనుమకొండలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరిగే ఓసిల సింహగర్జన సభకు ఓసిలుఅధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోపు జైపాల్‌రెడ్డి, ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్‌ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మైలారం గ్రామంలో ఓసిల సందర్భంగా వారు మాట్లాడుతూ ఓసిలకు జరుగుతున్న అన్యాయాలను ప్రజల ముందుకు తీసుకువచ్చేందుకు ఓసిల సింహగర్జన బహిరంగసభ ఒక చారిత్రాత్మక కార్యక్రమంగా నిలవనుందని అన్నారు. ఓసిల ప్రజల స్వాభిమానం, హక్కుల సాధన, ప్రాంతీయ అభివృద్ధి కోసం ఈ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. జాతీయ, రాష్ట్ర స్థాయి ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలని అలాగే ఓసి ఈడబ్ల్యూఎస్ బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓసిలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుబ్బ శ్రీనివాస్, ఓసి జేఏసి రాష్ట్ర సలహాదారులు రావుల నరసింహారెడ్డి, జెఏసి నెంబర్ జిల్లా జీను అనిరెడ్డి, మండల బాధ్యులు రెంటాల గోవర్ధన్‌రెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం మైలారం అధ్యక్షులు రాజిరెడ్డి, తుమ్మ భూపాల్‌రెడ్డి, బొమ్మినేని బుచ్చిరెడ్డి, లేతాకుల సుధాకర్‌రెడ్డి, బొమ్మినేని రాజిరెడ్డి, ఐరెడ్డి వెంకటరెడ్డి, గోపిరెడ్డి, సుమతి యాదవరెడ్డి, మాజీ సర్పంచ్, వైశ్య సంఘం అధ్యక్షులుసతీష్‌శ్రీనివాస్,వెంకన్న,తదితరులుపాల్గొన్నారు.

## తహసీల్దారును కలిసిన ఖానాపురం సర్పంచ్



**ప్రజాపక్షం/ఖానాపూర్:**ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో ఖానాపురం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా ఎన్నికైన దాసరి రమేష్ ఖానాపురం తహసీల్దారు నంగునూరు రమేష్‌ను శనివారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా తహసీల్దారు సర్పంచ్ రమేష్‌ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే మెరుగైన ఫలితాలు ప్రజలకు అందుతాయని దీనికి మీ సహకారం అందించాలని కోరారు. నాయబ్ తహసీల్దారు రాజా రేణుక, ఆర్‌ఐలు గాయత్రి, స్వామి, రికార్డు అసిస్టెంట్లు సుధాకర్, శివకోటి, జిపిఓలు స్వప్న, రమేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం చేయాలి

### ఎంసిపిఐ(యు) జిల్లా కమిటీ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి



**ప్రజాపక్షం / నర్సంపేట :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలను ఉధృతం చేయాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ప్రలోభాలపై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు కృషి చేయాలన్నారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) ఎంసిపిఐ (యు) వరంగల్ జిల్లా కమిటీ సమావేశం నర్సంపేట పార్టీ ఆఫీసు ఆవరణలో జిల్లా కమిటీ సభ్యుడు కొత్తకొండ రాజమౌళి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భాంగా గాదగోని రవి మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం స్వదేశీ నినాదంతో అధికారంలోకి వచ్చి విదేశీ పెట్టుబడిదారులకు సామ్రాజ్యవాదులకు అనుకూలంగా విధానాలను రూపొంది దేశీయ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నదని, ఈ క్రమంలో కార్మికుల, రైతుల, ప్రజల హక్కులను హరించే విధంగా గతంలో ఉన్న చట్టాలను కాలరాస్తూ నియంతృత్వ విధానాలను రూపొందిస్తూ దేశాన్ని అధోగతి పాలు చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కు మారస్వామి, మందరవి, జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, కుసుంబా బాబురావు, వంగల రాగసుధ, నా గేల్లి కొమురయ్య, మాలోత్ సాగర్, సుంచు జగదీశ్వర్ , ముక్కెర రామస్వామి, జిల్లా కమిటీ సభ్యులు సింగతి మల్లికార్జున్, కేశెట్టి సదానందం, దామ సాంబయ్య, మాలోత్ ప్రత్యూష, ఎగ్గని మల్లికార్జున్, అప్పనపురి నరసయ్య, మాలి ప్రభాకర్, గణిపాక ఓదేలు తదితరులు పాల్గొన్నారు.

## కెటిఆర్ సభకు బయల్దేరిన బిఆర్ఎస్ శ్రేణులు

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మహబూబాబాద్ జిల్లాలో జరుగనున్న బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సభకు బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన నూతన సర్పంచ్‌లు, మండలానికి చెందిన సీనియర్ నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి, శ్రీకాంత్‌గౌడ్ నేతృత్వంలో నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్‌గౌడ్, మండల కార్యదర్శి, కామారెడ్డి గూడెం సర్పంచ్ చింత రవి, నాయకులు పాల్గొన్నారు.

## దర్గా షరీఫ్ ఉత్సవాల్లో ఎమ్మెల్యే రేవూరి



**ప్రజాపక్షం/నడికూడ** : నడికూడ మండలం ముస్త్యాలపల్లి గ్రామంలోని మహమ్మద్ ఖాజా ఖాద్రి దర్గాలో జరుగుతున్న ఉర్సు షరీఫ్ అజాజ్ మదర్ షావలి ఉత్సవాలలో శనివారం ముఖ్య అతిథిగా పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంప్రదాయ పద్ధతిలో ఎమ్మెల్యే కు స్వాగతం పలికారు. అనంతరం చాధర్ సమర్పించి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇక్కడి దర్గా ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉందని,ఉర్సు షరీఫ్ అజాజ్ మదర్ షావలి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మతసామరస్యాన్ని కాపాడుతూ అందరికీ సమాన న్యాయం అందేలా చూస్తుందని అన్నారు. పరకాల నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.దర్గా పరిసర ప్రాంతాలను పరిశీలించి,దర్గా అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.అనంతరం ముస్తాలపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలకు స్వచ్ఛ ఇవం హరిత్ విద్యాలయ రేటింగ్(ఎస్ హెచ్ వీఆర్) రాష్ట్రస్థాయిలో సెలెక్ట్ అయిన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందుకూరి శ్రీనివాస్ ను శాలువాతో ఎమ్మెల్యే సన్మానించారు.ఈ సందర్భంగా చౌట్‌పర్తి,ముస్త్యాల పల్లి సర్పంచ్‌లు ఓదెల సమ్మయ్య,మేకమల్ల వెంకటేష్,ఎమ్మెల్యేలను సన్నాంచారు.

## ఉచిత కంటి పరీక్షను సద్వినియోగం చేసుకోవాలి :కుమారస్వామి



**ప్రజాపక్షం/నడికూడ :** హనుమకొండ జిల్లా నడికూడ మండలం వరికోల్ గ్రామంలో ఆదివారం 28 తేదీన ఒకే రోజున గ్రామపంచాయతీ, రెడ్డి కమ్యూనిటీ హాల్, గవర్నమెంట్ స్కూల్, ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ యందు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి వారి పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష కళ్లద్దాలు పంపిణి నిర్వహిస్తున్నామని వరికోల్ గ్రామ సర్పంచ్ దుగ్గేలా కుమారస్వామి తెలిపారు.కావున గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఆయన కోరారు.

## ప్రాజెక్టు నగర్ గిరిజనులకు చేయూత



**ప్రజాపక్షం/మంగపేట:**మంగపేట మండలం బాలన్నగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో ప్రాజెక్టు నగర్ ఆదివాసీ నిరుపేద గిరిజన గూడెంలో స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ టివిఆర్ సూరి ఆధ్వర్యంలో రాబిన్ హుడ్ ఆర్మీ వారీ సహకారంతో నిరుపేద గిరిజనులు అయిన 22 కుటుంబాలకు చెందిన వారికీ చలికాలం కావటంతో రగ్గులు దుప్పట్లు గూడెంలో విద్యుత్ లేక పోవడంతో సోలార్ లైట్లు పిల్లలకు పండ్లు బిస్కెట్స్ గిరిజన కుటుంబాలకు అందజేసి రాబిన్ హుడ్ ఆర్మీ చేయూత సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/రాయపర్తి:** రాయపర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన పోలీస్ యాకయ్య కుమారుడు ఐత నల్ల ప్రశాంత్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి, హాస్పటల్‌లో చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా శనివారం వరంగల్‌లోని వారి నివాసంలో బాధిత కుటుంబాన్ని ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్‌ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించి రూ.3వేల ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు లేతాకుల రంగారెడ్డి, రాయపర్తి మాజీ సర్పంచ్ గారె నర్సయ్య, మాజీ ఎంపిటిసి ఐత రామ్‌చందర్, గ్రామపార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన ప్రతినిధి గజవెల్లి ప్రసాద్, సంకినేని ఎల్లస్వామి, కోలా సంపత్, ఐత రవి, జంపి, గుండె రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్‌లో ఘనంగా సిపిఐ శత జయంతి ఉత్సవాలు



**ప్రజాపక్షం/కాజీపేట :** అమరుల త్యాగాల వలన ఎర్ర జెండాకు వంద ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శతజయంతి ఉత్సవాలను హనుమకొండ జిల్లాలోని కాజిపేట్ మండలంలో రాంపూర్ బొంతుగుట్ట సర్వే నంబర్ 347 ప్రభుత్వ భూమిలో భూ పోరాట కేంద్రం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ అరుణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం బరిగెల కుడి స్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎల్లేష్ హాజరై మాట్లాడుతూ సిపిఐ జయంతి ఉత్సవాల సందర్భంగా ఖమ్మంలో జనవరి 18వ తేదీన 5 లక్షల మందితో పెద్ద బహిరంగ సభ నిర్వహిస్తున్నారని, ఈ మహాసభకు 40దేశాల నుండి పాల్గొంటారని, కనివిని ఎరగని రీతిలో ఈ మహాసభను జయప్రదం చేయుటకు ప్రతి గ్రామం నుండి కార్మిక వర్గం, సిపిఐ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మునిగాల బిక్షపతి, వక్కల పుష్ప, ప్రతిభ, శ్రీలక్ష్మి, గడ్డం శ్రీధర్, మునిగాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌లుగా నాడు తల్లి, నేడు కొడుకు

**ప్రజాపక్షం/రేగోడ్:**మండల కేంద్రంలో చౌదర్పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికల్లో అమ్మ విజయం సాధించగా నేడు జరిగినా ఎన్నికల్లో కొడుకు విజయం సాధించాడు మండలంలోని చౌదర్పల్లి గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓకే ఇంటిలో నాడు తల్లి నేడు కొడుకు ఎన్నికల్లో సర్పంచ్‌గా ఎన్నికైనారు 2019 ఎన్నికల్లో ఓపెన్ జనరల్ రిజర్వ్ కావడంతో కళావతి విజయం సాధించరు కొడుకు రాయిపల్లి సురేందర్ 2025 పోటీ చేసి విజయం సాధించడం పై పలువురు అభినందించారు పలువురు అభినందిచారు

## యువత ఆర్థికంగా ఎదగాలి

**ప్రజాపక్షం/శివ్వంపేట :** యువత ఆర్థికంగా ఎదగాలని కాంగ్రెస్ నాయకులు, ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ అన్నారు. మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త అందె నర్సింలు నూతనంగా కిరాణంజనరల్ స్టోర్ ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా బండారి గంగాధర్ హాజరై ప్రారంభించారు. కస్టమర్ల కు నాణ్యమైన సరుకులు అందించి ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజీఆర్ అధ్యక్షులు కుమ్మరి నాగరాజు, అందె హనుమంతు, పెంటమ్మ, రాజు, సంతోష్, పెద్దపులి దుర్గయ్య, పిల్లి మణికంఠ తదితరులు ఉన్నారు.

## నట్టల నివారణ మందులు పంపిణీ

**ప్రజాపక్షం/మనోహరాబాద్:**మండలం లోని మేజర్ గ్రామపంచాయతీ కళ్ళకల్ గ్రామంలో శనివారం పశు వైద్య అధికారులు గొర్రెలకు,మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ మద్దూరి నవ్య నాగరాజ్ గౌడ్, ఉప సర్పంచ్ వీరబోయిన ప్రవీణ్ కుమార్ ముదిరాజ్ లు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా పశు వైద్య అధికారులతో పాటు నూతన పాలక వర్గ సభ్యులు అంతా కలిసి మూగజీవాలకు నట్టల నివారణ మందులు తాగించారు. ఈ సందర్భంగా జిల్లా పశు వైద్య అధికారి వెంకటయ్య మాట్లాడుతూ, ప్రతి మూడు నెలలకు ఒకసారి గొర్రెలకు, మేకలకు తప్పనిసరిగా నటల నివారణ మందును తాగించాలని పేర్కొన్నారు. పాలకవర్గ సభ్యులు మల్లేష్ యాదవ్, ఇర్ఫాన్, ఆరిఫ్ ఖాన్, సాయం బాబు, సత్యనారాయణ, వీరబోయిన శివకృష్ణ ముదిరాజ్, బంటు శ్రీశైలం, కనిగిరి కృష్ణ, నాయకులు నరేందర్ రెడ్డి, సర్విన్ గౌడ్, గొర్రెల కాపర్లు, పశు వైద్యాధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పొడిచన్ పల్లిలో నీటి సమస్య తీర్చడానికి ఐదు బోర్లు

**ప్రజాపక్షం/పాపన్నపేట:**పాపన్నపేట మండల పరిధిలోని పొడిచన్‌పల్లి గ్రామంలో నీటి ఎద్దడి తీర్చడంలో భాగంగా ఐదు బోర్లు శనివారం వేయించారు. గ్రామంలోని 1, 4, 5, 8, 12 వార్డులలో నీటి సమస్య ఉండడంతో ఆయా అవార్డులలో 5 బోర్లు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సర్పంచ్ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు వేయించామన్నారు. ఈ కార్యకర్మంలో సర్పంచ్ ఎర్ర వెంకయ్య, ఉప సర్పంచ్ బుగ్గార సంతోష్ రెడ్డి, నాయకులు రజినీకాంత్ రెడ్డి, వార్డ్ సభ్యులు భూమి రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల పట్టా భూమిలో అక్రమ కట్టడాలు



**ప్రజాపక్షం/మంగపేట:** మండలంలో గంపోనిగూడెంలో గ్రోమోర్ సెంటర్ వద్దా ట్రైబల్ కోర్ట్ ఎల్టీఆర్ నోటీసులు ఇచ్చిన పట్టించుకోకుండా గిరిజనులను బెదిరిస్తూ భయపెడుతూ దౌర్జనంగా గిరిజనుల పట్టా భూమిలో అక్రమ కట్టడాలు కడుతున్న మహమ్మద్ హుస్సేన్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిట్ కేసు నమోదు చేసి అక్రమ కట్టడాలను నిలుపుదల చేయాలని మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర నాయకులు ఈసం యాదయ్య డిమాండ్ చేశారు. మండలం లోని పద్మార్ రెవెన్యూ గ్రామంలో ఆదివాసి గిరిజన తెగకు చెందిన ముక్తి పాపయ్య తండ్రి పొట్టి పేరు మీద ఉన్న సర్వేనెంబర్ 95,96 లో 2.30 గుంటల పట్టా భూమిలో మహమ్మద్ హుస్సేన్ అనే గిరిజనేతరులు అక్రమంగా ఆక్రమించుకొని గిరిజన చట్టాలు 1/59, 1/70, పెసా ఎల్టిఆర్ చట్టాలకు విరుద్ధంగా వ్యతిరేకంగా గిరిజనుల పట్టా భూములను ఆక్రమించుకొని అక్రమంగా కడుతున్న ఇంటి నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఇట్టి గిరిజనేతరులు చేపడుతున్న భవన నిర్మాణం స్థలాన్ని పరిశీలించి గిరిజనులదే పట్టా భూమి అని డాక్యుమెంట్ తో సహా మొత్తం చూడడం జరిగింది. పూర్తిగా గిరిజనుల పట్టా భూమి అన్ని నిర్ధారించడం జరిగింది. ఇది ఎట్టి పరిస్థితుల్లో గిరిజనులకే చందాల్సిన భూమి ట్రైబల్ కోర్ట్ ఎల్టీఆర్ నోటీసు ఉన్నప్పటికీ గిరిజనుల చట్టాలకు విరుద్ధంగా అక్రమంగా నిన్న స్లాబ్ పోయడం జరిగింది. ఇట్టి గిరిజనేతరుల అక్రమ కట్టడాన్ని నిలుపుదల చేయాలని ఆ దివాసి సంఘాలుగా డిమాండ్ చేస్తున్నాం. అదే వి ధంగా గిరిజనుల పట్టా భూమి గిరిజనులకు ఇప్పించాలని జిల్లా కలెక్టర్ ఐటిడిఏ పిఓ మండల తహాసిల్దార్ ను కోరిన మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ క మిటీ తరుపున డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమ ంలో మన్యసీమ మండల అధ్యక్షుడు తాటి నాగరాజు, తోలేం నరసింహా రావు, గొప్ప చంద్రకాంత్, అన్నెబోయిన సమ్మయ్య, తోలేం సుధాకర్, చాదా హరి, చీమల నాగభూషణం, జోగా బాబు, మన్య సీమ, జిల్లా మహిళా నాయకులు ఇరుప అరుణ తోలేం సౌమ్య ముక్తి రవి రాములు లక్ష్మి పాపారావు పాల్గొన్నారు.

## ఎనగండ్ల గ్రామానికి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం



**ప్రజాపక్షం/కొల్చారం:**మండల పరిధిలోని ఎనగండ్ల గ్రామానికి నూతనంగా మంజూరైన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం మంజూరుకు సహకరించిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నట్లు కోరబోయిన శివప్రసాద్ ఒగ్గు మహేష్ లు వెల్లడించారు. యనగండ్ల గ్రామానికి పిఎసిఎస్ లేక రైతులు ధాన్యం విక్రయించుకోవడానికి కానీ ఫర్టిలైజర్ తీసుకోవడానికి కానీ రంగంపేట వెళ్లే వారు దీంతో రైతులకు అనేక ఇబ్బందులు ఏర్పడ్డాయని తెలిపారు. గ్రామానికి సంబంధించిన పిఎసిఎస్ ప్రత్యేకంగా ఉండాలని సంకల్పంతో మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని వెల్లడించారు. ఎనగండ్ల గ్రామానికి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ) మంజూరు కావడానికి సహకరించిన భారతీయ జనతా పార్టీ సభ్యులు కోరబోయిన శివప్రసాద్, ఒగ్గు మహేష్, మన్నె సుభాష్, కుసంగి శ్రీశైలం, ఏశబోయిన శంకర్, రాందాసు, భూమయ్య, భిక్కనూరి సాయిబాబా గౌడ్, బ్యాగరి సురేష్, పల్లె వెంకటేశం, లింగం, వై.మాందాపూర్, వెంకటేష్, శేఖర్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు బైండ్ల సత్యనారాయణ, మండల అధ్యక్షుడు పంతులు హరీష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు ని కలవడానికి సహకరించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళి యాదవ్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## ప్రతి సంవత్సరం డిసెంబర్ 26న వీర్ బాల్ దివస్




**ప్రజాపక్షం/వెల్దుర్తి:**బాబా జోరావర్ సింగ్ జీ మరియు బాబా ఫతేసింగ్ జీ ల బలిదానాలను గౌరవించడానికి ప్రతి సంవత్సరం డిసెంబర్ 26 న వీర్ బాల్ దివస్ గా పాటించనున్నట్లు ప్రధానమంత్రి ప్రకటించారు. నిన్న పాఠశాలకు సెలవు ఉన్నందున ఈరోజు కార్యక్రమాలు పాఠశాల స్థాయిలో నిర్వహించాలని అధికారులు ఆదేశించినందున పాఠశాల లో జరుపుకున్నామని ప్రధానోపాధ్యాయులు సాంబయ్య తెలిపారు ఈ సంవత్సరం వీర్ బాల్ దివస్ యొక్క థీమ్ వీరత్వం అంటే ధైర్యసహసాల ప్రదర్శన. ఈరోజు పాఠశాల స్థాయిలో వీరత్వం వీర బాలలపై ప్రత్యేక సమావేశం మరియు విద్యార్థులకు డ్రాయింగ్ పెయింటింగ్ కథలు చెప్పడం నినాదాలు వంటి పోటీలు ఏర్పాటు చేయడం జరిగింది. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. వీర్ బాల్ దివస్ యొక్క నేపథ్యము. వీరు శ్రీ గురు గోవింద్ సింగ్ కుమారులు వీరు ఆనందపూర్ సాహెబ్ లో జన్మించారు. వీరి చిన్నతనంనే అనగా 1705 డిసెంబర్ 7న ఉదయం చంకౌర్ యుద్ధం జరిగిన రోజున వీరి ఇరువురిని మరియు వీరి అమ్మమ్మను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చివరికి వీరిని పోలీసు అధికారులు ఉరి తీశారు. దీని ద్వారా విద్యార్థులలో ఐక్యతను, దేశభక్తిని పెంపొందించడానికి వీరి యొక్క ధైర్య సాహసాలు ఉపయోగపడతాయని ప్రధానోపాధ్యాయులు సాంబయ్య తెలియజేశారు. ఈరోజు పాఠశాల స్థాయిలో కార్యక్రమాలు వి.వెంకటస్వామి, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు గారి ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, నర్సింహా రెడ్డి, ఖదీర్ పాషా, రాము, వెంకట్ రెడ్డి,పద్మజ, వాణిశ్రీ, శైలజ, అర్చన, మహేష్, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దారంతా గుంతలే ... రాకపోకలకు గండమే

**ప్రజాపక్షం/రేగోడ్:** మండల కేంద్రంలో ని పోచారం నుండి ప్యారారం గ్రామానికి వెళ్లడానికి రెండు కిలో మీటర్ దారి పొడవైన వందల గుంతులు ఏర్పడ్డాయి లోతున గుంతలు ఉండడంతో కార్లు ఇతర వాహనాలు అదుపుతప్పి పడిపోతున్నాయని ద్విచక్ర వాహనాదారులు తరచూ గాయాలు పాలవుతున్నారు ప్రభుత్వాలు మారిన రోడ్డు మరమ్మతులు చేయడం తేదని వాహనదారులు గామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అధికారులు స్పందించి రోడ్డ మరమ్మతులు చేయాలని గామ ప్రజలు కోరుతున్నారు.

## మెదక్‌లో వైభవంగా అయ్యప్ప మహా పడి పూజ



**ప్రజాపక్షం/మెదక్ :**వేద పండితుల మంత్రోచ్చారణాలు అయ్యప్ప స్వాముల శరణుఘోష, భక్తుల జయజయ ద్వానాలు, నడుమ అయ్యప్ప స్వామి మహా పడి పూజ శనివారం మెదక్ లో వైభవంగా జరిగింది. స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో ఉదయం గణపతి, సుబ్రమణ్య స్వామి పూజ నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామి విగ్రహానికి అభిషేకం, ప్రత్యేక అలంకరణ చేశారు. గురుస్వాములు హరిదాస్, వైద్య రాజు ఆధ్వర్యంలో పడి పూజ జరిగింది. రంగంపేట ఆశ్రమం మాధవనందా సరస్వతి స్వామి హాజరై ఉపదేశం ఇచ్చారు. ఈ సందర్భంగా పడి వేలం పాటను రూ.88,888 దక్కించుకున్న జీవన్ రావు, నర్సింగ్, వేణు, ప్రవీణ్, పవన్, ఉప్పల శ్రీనివాస్, నరేష్ స్వాములు పడి వెలిగించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే లు పద్మా దేవేందర్ రెడ్డి, మైనంపల్లి హనుమంత్ రావు, భారాస నేత తిరుపతి రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మెన్ చంద్రపాల్, మాజీ వైస్ చైర్మన్ అశోక్ పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ బాధ్యులు రామాంజనేయులు లక్ష్మీపతి, కొండ శ్రీనివాస్, వీర్ కుమార్, చక్రపాణి, ఉప్పల శ్రీనివాస్, మహేందర్, శ్రీకాంత్, మనోజ్ , శ్రీపాల్, రమేష్ పాల్గొన్నారు.

## వెల్దుర్తి మండల అభివృద్ధికి సర్పంచుల ఫోరం కృషి

**ప్రజాపక్షం/వెల్దుర్తి:**వెల్దుర్తి మండల అభివృద్ధికి సర్పంచుల ఫోరం కృషి చేస్తుందని వెల్దుర్తి మండల సర్పంచ్ల పోరం అధ్యక్షులు జలాల్పూర్ సర్పంచ్ కృష్ణ తెలిపారు. సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా ఎన్నుకున్న సందర్భంగా ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీకి నిధుల కోసం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సహకారంతో వెల్దుర్తి మండలాన్ని అభివృద్ధి పరస్థానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు కృష్ణ గౌడ్, శంకర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వెల్దుర్తి ఉప సర్పంచ్ శ్రవణ్ కుమార్, నెల్లూరు సర్పంచ్ రంగారెడ్డి, మల్లేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సదాశివపేట పట్టణ పద్మశాల క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/ సదాశివపేట :**ముద్రించబడిన 2026 క్యాలండర్ ఆవిష్కరణ ,జనరల్ బాడి సమావేశం కార్యక్రమం ఆదివారం నాడు స్థానిక చేనేత సహకార సంఘంలో ఏర్పాటు చేయడమైనదని కుల దైవాల అద్యక్ష కార్యదర్శులు ,సభ్యులందరూ హాజరు కావాలని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సంగారెడ్డి జిల్లా ప్రదాన కార్యదర్శి సదాశివపేట పట్టణ పద్మశాలి అద్యక్షులు మునిపల్లి విశ్వనాథం తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యత్వం నమోదు ఐడి కార్డు గురించి మున్సిపల్ ఎన్నికల గురించి శ్రీ మార్కండేయ భవన అంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం అద్యక్షులు గుండు సత్యనారాయణ తెలంగాణ రాష్ట్ర పద్మశాలి యువజన అధ్యక్షుడు గండిమల్లే రాజు హాజరుకానున్నారని తెలిపారు.

## అన్నదాన కార్యక్రమం

**ప్రజాపక్షం/కౌడిపల్లి :**మండల పరిధిలో కంచనపల్లి గ్రామంలో హనుమాన్ దేవాలయం వద్ద కొత్తగా ఎన్నికైన ఉప సర్పంచ్ తుంపల లక్ష్మణ్ స్వప్న దంపతుల ఆధ్వర్యంలో చంద్రం అభిషేక అలంకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం గ్రామస్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ లక్ష్మణ్ మాట్లాడుతూ, ఆ భగవంతుడి దయవల్ల ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని రైతులు సంతోషంగా ఉండాలని భగవంతుని కోరుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సత్యం గౌడ్ గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అమ్మవారి సన్నిధిలో ఎస్‌సి, ఎస్‌టి చైర్మన్

ప్రజాపక్షం/పాపన్నపేట:ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని అమ్మ వారిని ఎస్‌సి, ఎస్‌టి చైర్మన్ బక్కి వెంకటయ్య దర్శించుకున్నారు. శనివారం ఆయన అమ్మవారి క్షేత్రానికి చేరుకోగానే ఆలయ పూజారులు, ఆలయ ఈవో చంద్రశేఖర్ రాజగోపురం నుండి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ఇఒశాలువతో సన్మానించారు. తహిసిల్దార్ సతీష్ కుమార్, పాపన్నపేట చీకోడ్ హాస్టల్ వార్డెన్లు మహేష్, శ్రీనివాస్ తోపాటు ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్

ప్రజాపక్షం/సదాశివపేట:జిహెచ్ ఎంసి అమీన్పూర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ గా నియమితులైన ప్రదీప్ కుమార్ శనివారం సాయంత్రం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. నూతనంగా ఏర్పడిన అమీన్పూర్ సర్కిల్ పరిధిలోని ప్రతి వార్డు అభివృద్ధికి చిత్త శుద్ధితో కృషి చేయ దంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే జిఎంఆర్ సూచించారు.

## ఇస్నాపూర్‌లో కుమ్మరి రమేష్ జన్మదిన వేడుకలు

ప్రజాపక్షం/సదాశివపేట:ఇస్నాపూర్‌లో నాయకుడు కుమ్మరి రమేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్టింగ్ చేసి రమేష్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఇస్నాపూర్ మాజీ సర్పంచ్ గడ్డం బాలమణి శ్రీశైలం , నారాయణదాస్, హనుమంత్ తదితర నాయకులు పాల్గొని రమేష్‌కు కేక్ కట్టింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భారీగా హాజరైన యువజనులు పుష్ప గుచ్చాలు అందించి తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు. తమ పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరు పేరున దన్యవాదాలు తెలుపుతున్నానని కుమ్మరి రమేష్ తెలిపారు.

## ఎమ్మెల్యే జిఎంఆర్‌ను కలిసిన పటాన్‌చెరు డిప్యూటీ కమిషనర్



ప్రజాపక్షం/ సంగారెడ్డి; పటాన్చెరు కేంద్రంగా నూతనంగా ఏర్పడిన జిహెచ్ఎంసి 46 పటాన్‌చెరు సర్కిల డిప్యూటీ కమీషనర్‌గా నియమితులైన సురేష్ శని వారం సాయంత్రం పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. సర్కిల్ పరిధిలో నూతనంగా విలీనమైన తెల్లాపూర్, ముత్తంగి జేపి కాలనీల పరిదిలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు శరవేగంగా కొనసాగాలని ఎమ్మెల్యే జిఎంఆర్ సూచించారు.

# గజ్వేల్ లో...ఎగిరేది బిఆర్‌ఎస్ జెండానే..!

### ఎఫ్‌డిసి మాజీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి



ప్రజాపక్షం/గజ్వేల్:గజ్వేల్ నియోజకవర్గం ఎప్పటికీ కెసిఆర్ అడ్డా కాగా, ఎగిరేది బీఆర్ఎస్ జెండానే అని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం గజ్వేల్ లోని కేసీఆర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అబద్దాల పునాదులపై ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు చేసిందేమీ లేదని ఎద్దేవా చేస్తూ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను దమ్ముంటే వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గజ్వేల్ సీటుపై పగటి కలలు కంటున్న కాంగ్రెస్ నేతలు తామే మెజారిటీ సర్పంచ్ స్థానాలు గెలుపొందినట్లు చెప్పుకోవడం సిగ్గుచేటని నిలదీశారు. సమస్యలను పట్టించుకోక పోతుండగా, నిత్యం సీఎం రేవంత్ రెడ్డి సహా మంత్రులు కెసిఆర్ జపం చేస్తున్నట్లు విమర్శించారు. గజ్వేల్ సభలో కెసిఆర్ పై రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, గడ్డం వివేక్ వెంకటస్వామి చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. అభద్రతాభావంలో ఉన్న కాంగ్రెస్ సర్పంచ్ లు తమతో నిత్యం టచ్ లో ఉంటున్నారని, తాము గేట్లు ఎత్తేస్తే ఒక్కరు కూడా మిగలరని చెప్పారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి గజ్వేల్ కు నయా పైసా ఇవ్వకుండా అభివృద్ధిలో నియోజకవర్గాన్ని పరుగులు పెట్టించిన కేసీఆర్ ను విమర్శిస్తే ఇక్కడి ప్రజలు సహించరని అన్నారు. అభివృద్ధి కంటికి కనిపిస్తున్నప్పటికీ వారు అజ్ఞానులుగా మాట్లాడడం తగదని, చిత్తశుద్ధి ఉంటే పర్యటనలు మాని ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీలోని కుమ్ములాటలు కప్పిపుచ్చుకుంటూ బిఆర్ఎస్ పార్టీపై దుమ్మెత్తి పోయడం మానుకోవాలని హితవు పలికారు. చేసేది చెప్పని మంత్రులు అబద్దాలు చెప్తూ వెళ్తే భవిష్యత్తులో వారి పర్యటనలు అడ్డుకుంటామని వివరించారు.

## టెండర్ల ద్వారా రెండు కోట్ల ఒక్క లక్ష 30 వేల ఆదాయం

ప్రజాపక్షం/పాపన్నపేట:పుణ్యక్షేత్రమైన ఏడుపాయల లో కొబ్బరికాయలు. ఓడి బియ్యం. తదితరుల వాటికి బహిరంగ టెండర్లు వేయగా రెండు కోట్ల ఒక్క లక్ష 30 వేల ఆదాయం వచ్చినట్లు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్ రెడ్డి, ఆలయ ఈవో చంద్రశేఖర్ వెల్లడించారు. శనివారం ఈఓ కార్యాలయంలో , దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ సుధాకర్ రెడ్డి ఆలయ ముఖ్య అర్చక రవికోటి శంకర్ శర్మ, దేవస్థానం సిబ్బంది, పోలీస్ సిబ్బంది సమక్షంలో సీల్ టెండర్, బహిరంగ వేలం నిర్వహించారు. ఈ వేలం పాటలో దేవస్థానం వద్ద సంవత్సరం పాటు కొబ్బరికాయలు విక్రయించడానికి 1కోటి 10లక్షల 30వేలకు మెదక్ చెందిన దరంకర్ లింగాజీ దక్కించుకున్నారు. అమ్మవారి ఒడిబియ్యం 91 లక్షలకు ఎల్లాపూర్ చెందిన జనార్దన్ రెడ్డి హెచ్చు పాట పాడి కైవసం చేసుకున్నారు. దేవస్థానం వద్ద పూజా సామాగ్రి అమ్ముకోవడం, జాతరలో ఎంటర్టైన్మెంట్ అండ్ ఎగ్జిబిషన్ నిర్వహించుకునే హక్కు వేలం పాటలో సరైన ధర రానందున వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జిహెచ్ఎంసి కమిషనర్‌కు వార్డు డీలిమిటేషన్‌పై ప్రతిపాదనలు

ప్రజాపక్షం/సదాశివపేట:పటాన్‌చెరు నియోజకవర్గంలో జీహెచ్ఎంసి వార్డు డిలిమిటేషన్ కారణంగా తలెత్తుతున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బీఆర్ఎస్ నేతలు జీహెచ్ఎం సీ కమీషనర్ శ్రీ ఆర్ వి. కర్ణన్ శనివారం రోజు హైదరాబాద్‌లోని హెడ్ ఆఫీస్‌లో కలిశారు. ఈసందర్భంగా నేతలు మూడుచోట్ల ప్రధాన వినతులు సమర్పించారు. ప్రస్తుత అమీన్‌పూర్ సర్కిల్ రామచంద్రాపురం ,సర్కిల్ గా మార్చి ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా మౌళిక వసతులు అభివృద్ధి చేయాలని , వెలిమల గ్రామాన్ని భౌగోళిక పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా తెల్లాపూర్, డివిజన్ పరిదిలో చేర్చాలని, విద్యుత్ నగర్ కాలనీ మొత్తాని తిరిగి తెల్లాపూర్ డివిజన్ లో కలిపి మౌళిక సదుపాయలు సమస్యలను పరిస్కరించాలని ఈ వినతులను జాగ్రత్తగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని కమీషనర్ ఆర్‌వి కర్ణన్ హామీఇచ్చారు. ఈ సమావేశంలో




పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జీ ఆదర్శ్‌రెడ్డి , బారతి నగర్ డివిజన్ కార్పోరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, కౌన్సిలర్ రవీందర్‌రెడ్డి సర్కిల్ ప్రెసిడెంట్ పరమేష్ యాదవ్, బీఆర్ఎస్ కో ఆర్డినేటర్ చిన్నా శ్రీకాంత్‌రెడ్డి ,అప్పల బాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## కోతుల నుండి కాపాడలని శానిటరీ ఇన్స్పెక్టర్‌కు వినతి

ప్రజాపక్షం / హుస్నాబాద్ :కోతుల నుండి కాపాడలని పట్టణంలోని టీచర్స్ కాలని వాసులు శనివారం హుస్నాబాద్ సానిటరి ఇన్స్పెక్టర్ బాలు ఎల్లమ్మకు బిఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధి మల్లికార్జున్‌రెడ్డితో కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మల్లికార్జున్‌రెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని పలు కాలనీల్లో ఉదయం వేల మహిళలు వాకిలి ఊడవడానికి తలుపు తీయాలంటే భయంతో వణికి పోతున్నారని ఒక్కొక్కసారి కోతుల మంద దాడిచేస్తే అనేక మంది మహిళలు గాయాల పాలు అయిన సంఘటనలు అనేకం ఉన్నాయని వెంటనే మున్సిపల్ నిధుల నుండి డబ్బులు కేటాయించి కోతుల పట్టించేందుకు తగు చర్య లు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాత్రి వేళ్లలో ఇండ్లపై పడుకుని ఇంటి పైకప్పులు తొలగిస్తున్నయని అన్నారు. తలుపులు తీస్తే ఒక్కసారి ఇంట్లోకి కోతుల మంద ప్రవేశించి నానా భీభత్సం చేస్తు వంట సామాన్లు ఎత్తుకు పోతున్నాయని అన్నారు. చిన్నపిల్లను కరుస్తున్నాయని అడ్డువస్తే మాపై దాడి చేస్తున్నాయని వెంటనే కోతుల నుండి మాకు రక్షణ కల్పించాలని వారు ఇన్స్పెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిఒ కొత్త కైలాసం, సావుల రవిందర్, సదానందం,దుర్గయ్య,కనకయ్య,గోవిందసాయి , పాల్గొన్నారు.

## ఘనంగా వంగ రాజేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని సిద్దిపేటలో ఆయన అభిమానులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. శనివారం వంగ రాజేశ్వర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని పేషెంట్లకు అన్నం,పండ్లు,వాటర్‌బాటిల్స్ పంపిణీ చేశారు. నంగునూర్ మండలంలోని ముండ్రాయి గ్రామంలో ఆయన అభిమానులు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత,అభిమానులు,నాయకులు పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించడం జీవితంలో మరిచిపోనని,మీ ప్రేమ అభిమానాలు ఎల్లప్పుడూ ఉండాలన్నారు. మీ సేవా కార్యక్రమాలను ఆదర్శమని,ప్రజల మధ్యనే కొనసాగుతానని తెలిపారు. తన జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల ఆశీస్సులు,అభిమానంతో మరింత బాధ్యతతో సేవ చేయగలుగుతానని పేర్కొన్నారు.



## కొల్చారం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా రవితేజ రెడ్డి

ప్రజాపక్షం/కొల్చారం:కొల్చారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా పైతర సర్పంచ్ యాబన్నగారి రవితేజ రెడ్డి ( బి ఆర్ ఎస్ ), ఉపాధ్యక్షుడి గా పోతంశెట్టిపల్లి సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్ (బిజెపి), ప్రధాన కార్యదర్శిగా తుక్కాపూర్ సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏడుపాయలలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో శనివారం ఈ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు యాబన్నగారి రవితేజ రెడ్డి మాట్లాడుతూ, ఎంతో నమ్మకంతో తన పై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని, మండలంలో బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి, సర్పంచుల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే సునీత రెడ్డి సహకారంతో కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా పలువురు మండల సర్పంచుల ఫోరమ్ కార్యవర్గాన్ని శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ ఉపాధ్యక్షులు అరిగె రమేష్ కుమార్, మాజీ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా, మండల యువత అధ్యక్షులు కోనాపూర్ సంతోష్ రావు, సర్పంచులు కొరబోయిన లక్ష్మి పెంటయ్య, మోత్కు నిర్మల మల్లేశం, అరిగే స్వర్ణలత విజయ్ కుమార్, పుర్రె కాంతమ్మ ప్రభాకర్, పుట్ల గళ్ళ యోహాన్, కన్నెబోయిన గీత రమేష్, వినోద్ నాయక్ స్వామి, మహేష్, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి బిఆర్ఎస్ ముఖ్య నాయకులు నరేందర్ రెడ్డి, వేమారెడ్డి, ముత్యం ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్ గౌడ్, సిద్ది రాములు, గౌరీ శంకర్, శ్రీకాంత్ రెడ్డి, ఆరె రవీందర్, సిద్దప్ప, మల్లేశం, మాజీ ఎంపిటిసి లు చంద్రశేఖర్ రెడ్డి, ఆదం ఎల్లయ్య, మాజీ సర్పంచ్లు భాను ప్రకాష్ రెడ్డి, మురళి గౌడ్, సంతోష ఎల్లేశం, బోయిని అంజనేయులు, జీవయ్య,మాజీ ఎంపీపీ మంజుల కాశీనాథ్, విట్టల్ రెడ్డి, జంగిటి పోచయ్య, సురేష్ గౌడ్, లక్ష్మీ నరసింహా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం




ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: శిశు మరణాలను అరికట్టేందుకు అంగన్ వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నట్లు సర్పంచ్ రజిత అన్నారు. శనివారం మండల పరిధిలోని తిగుల్ గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రజిత మాట్లాడుతూ గర్భిణి స్త్రీలకు, బాలింతలకు అంగన్ వాడి కేంద్రాలలో అందజేస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పౌష్టికాహారంతో పుట్టబోయే పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారని పేర్కొన్నారు.

**సర్పంచ్‌కు సన్మానం**

ఇటీవల కుదురుల రజిత తిగుల్ సర్పంచ్‌గా, ఉపసర్పంచ్‌గా శ్రీనివాస్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శనివారం రైతు బంధు రాష్ట్రకౌన్సిల్ మాజీ సభ్యుడు దేవి రవీందర్ శనివారం తిగుల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. అలాగే అంగన్ వాడి టీచర్ రుక్మిణి సర్పంచ్‌ను సన్మానించారు.

# పూజారుల వసతి గృహము, అన్నదాన సత్రములను ప్రారంభించిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/రేగొండ:**రేగొండ మండలం కొడవటంచ శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి ఆలయంలో ఎస్ డీ ఎఫ్ నిధులు రూ.90 లక్షలతో శనివారం నూతనంగా నిర్మించిన పూజారుల వసతి గృహము , అన్నదాన సత్రముల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై, శాస్త్రక్తంగా ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలేకాక సామాజిక సేవకు నిలయాలుగా ఉండాలని తెలిపారు. పూజారుల సౌకర్యార్థం వసతి గృహము ఏర్పాటు చేయడం అభినందనీయమని, అలాగే భక్తులకు అన్నదానం అందించే సత్రం ద్వారా సేవాభావం మరింత పెరుగుతుందన్నారు. ప్రభుత్వం ఆలయాల అభివృద్ధి, పూజారుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సదుపాయాలు మరింత విస్తరించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



రేగొండలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్

రేగొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేత, రంగయ్యపల్లి గ్రామ వాస్తవ్యులు పుల్లూరి బాపురావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా క్రికెట్ టోర్నమెంట్ ను ఎమ్మెల్యే జీఎస్సార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోకి రావడానికి ఇలాంటి టోర్నమెంట్లు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.ప్రభుత్వం క్రీడలు, యువత అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని, క్రీడాకారులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. యువత చదువుతో పాటు క్రీడలపై కూడా దృష్టి సారించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. టోర్నమెంట్ ప్రారంభానికి ముందు క్రీడాకారులతో పరిచయం చేసుకుని, వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, ఎన్ఎస్ఆర్ సంస్థల అధినేత నాయినేని సంపత్ రావు, కోటంచ ఆలయ చైర్మన్ ముల్కనూరు బిక్షపతి, ఆలయ ఈవో మహేష్, రేగొండ సర్పంచ్ మౌనిక అంజి, మండల పార్టీ అధ్యక్షులు ఇప్పకాల నర్సయ్య కాంగ్రెస్ నాయకులు పుల్లూరి బాబురావు, విజన్ రావు, బాబురావు, ఉమేష్ గౌడ్, పున్నం రవి, మేకల బిక్షపతి, కొలెపాకసాంబయ్య, పట్టెం శంకర్, మైస బిక్షపతి, ప్రసంగి,తదితరులు పాల్గొన్నారు.

## అంతర్గాంలో.. వేలాడుతున్న విద్యుత్తు తీగ..

**ప్రజాపక్షం/అంతర్గాం:** పెద్దపల్లి జిల్లా టిటిఎస్ అంతర్గాం గ్రామంలోని చర్చి, మాజీ సర్పంచి చింతల ప్రసన్న ఇంటి ఎదుట చెట్టు విరిగి విద్యుత్తు లైనుపై పడింది. విరిగి పడిన చెట్టు కింద విద్యుత్తు తీగె వేలాడుతూ ఉంది. ఎల్.సి. లైనుకు సంబంధించిన ఈ విద్యుత్తు లైను ఎప్పుడూ తెగుతుందో అన్నట్టుగా ఉంది. విరిగిపడిన చెట్టు కొమ్మల కింది నుంచే విద్యుత్తు సరఫరా అవుతోంది. చెట్టు కూలి వేలాడుతున్న తీగె గురించి చాలా రోజులుగా అధికారులకు చెబుతున్న ఏవరూ పట్టించుకోవడంలేదని కాలనీవాసులు తెలిపారు. ఇప్పటికైన ఏలాంటి ప్రమాదం చోటు చేసుకోక ముందే వెంటనే చెట్ల కొమ్మలు తొలగించి విద్యుత్తు తీగెను సరిచేయాలని ఎన్పీడీసీఎల్ అధికారులను కాలనీవాసులు కోరుతున్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

**ప్రజాపక్షం/పాలకుర్తి :** మెదక్ జిల్లా మనోహరాబాద్‌లో ఈనెల 27,28,29వ తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలకు పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఘన్ శ్యామ్‌దాస్‌నగర్‌లోని యూనివర్సల్ ఐఐటి, నీట్ ఫౌండేషన్ ఉన్నత పాఠశాల విద్యార్థి అల్లాడి ధనుష్ ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కల్వల సంతోష్ తెలిపారు. ఇటీవల గోదావరిఖనిలో పెద్దపల్లి జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో ధనుష్ ఉత్తమ ప్రతిభ కనబరచడంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా శనివారం విద్యార్థి ధనుష్‌ను పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ ఇస్మాయిల్, ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ అఫ్జల్‌లు అభినందించారు.

## అయ్యప్ప ఆలయంలో పూజ

**ప్రజాపక్షం/రామగుండం:** రామగుండం పట్టణ శ్రీభక్తాంజనేయస్వామి దేవాలయంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఉపాలయంలో మండల పూజా మహోత్సవం కార్యక్రమం శనివారం నిర్వహించారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కౌశిక హరి, లత దంపతులు, వోలాల సురేష్ దంపతులు, ఇతర దాతల సహకారంతో ఈ పూజలు చేపట్టారు. అయ్యప్పస్వామికి అభిషేకం, అన్నప్రసాద వితరణ, మండల పూజ మహోత్సవం, ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమాలు చేపట్టినట్లు గురుస్వామి గోపగోని రాములుగౌడ్ తెలిపారు.

# నెక్కొండలో ఘనంగా కుంకుమార్చనలు

**ప్రజాపక్షం/నెక్కొండ:**నెక్కొండ మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాలలో భాగంగా ఆలయంలో కొలువుదీరిన ఉత్సవ మూర్తులకు శుక్రవారం ప్రత్యేక కుంకుమ పూజలు ఘనంగా మహిళలు నిర్వహించారు. శ్రీ గోదాదేవి సహిల మహాకాళి, మహాలక్ష్మి , మహా సరస్వతి, వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవార్లకు మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కుంకుమార్చన చేసి మంగళకర ప్రార్థనలు చేశారు. ధనుర్మాస ప్రత్యేకతను ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ కార్యక్రమం ఆలయ ప్రాంగణాన్ని ఆధ్యాత్మిక శోభతో నింపింది. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీ రామలింగేశ్వర సేవా సమితి ప్రతినిధులు కుమారాచార్యులు, వేద జ్యోతిష్య పండితులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ శాస్త్రి పాల్గొని భక్తులకు ఆశీర్వచనాలు అందించారు.



ఈ కార్యక్రమంలో మహిళా ప్రతినిధులు గన్ను పద్మలత, గన్ను రజనీ, దొడ్డ కవిత, నంగునూరి శైలజ, సంగీత సుధ, ముడిదేని శ్రీలత, బొల్లం రాధిక, గుమ్మడవెల్లి స్వరూప, తవిడిశెట్టి సంధ్య, విజయ, కీర్తన, శ్రీలక్ష్మి , చంద్రకళ, మేఘన, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ధనుర్మాసంలో కుంకుమార్చన చేయడం సౌభాగ్యప్రదమని భక్తులు విశ్వసిస్తూ, కుటుంబ సంక్షేమం కోసం అమ్మవార్లను ప్రార్థించారు.

# రేపటి నుంచి ఎన్‌టిపిసిలో ఉల్లాస్ మేళా!

**ప్రజాపక్షం/గోదావరిఖని:** నూతన సంవత్సరం ప్రా రంభాన్ని పురస్కరించుకొని ఎన్‌టిపిసి పిటిఎస్‌లో ఉ ల్లాస్ మేళా 2025 కార్యక్రమాన్ని నిర్వహించనున్నా రు. ప్రతి యేటా ఏడాది చివరన ఈ ఉత్సవాలను నిర్వహిస్తారు. ఈనెల 28, 29వ తేదీల్లో రెండు రోజులపా టు సాయంత్రం వేళల్లో జ్యోతినగర్, పిటిఎస్‌లోని మ హాత్మా గాంధీ స్టేడియంలో ఈ వేడుకలను నిర్వహించనున్నారు. ఈ మేళాలో ఆహార పదార్థాల ప్రదర్శన, ఉ త్సాహభరితమైన మ్యూజికల్ నైట్, ఆట పాటలు వ ంటి సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి. లక్కీ డ్రా ద్వారా విజేతలకు ప్రత్యేక బహుమతులు అందజేయనున్నారు. ఈ మేళాకు ముఖ్య అతిథులుగా ఎన్‌టిపిసి రీజినల్ ఈ.డి. అరిందం సిన్హా, రామగుండంతెల ంగాణ ప్రాజెక్టుల ఈ.డి. చందన్ కుమార్ సమంత, వ సుధ మహిళా మండలి అధ్యక్షురాలు రూపాలి సిన్హాలు హాజరు కానున్నట్లు దీప్తి మహిళా సమితి రామగుండం ప్రాంత అధ్యక్షురాలు రాఖీ సమంత, ప్రధాన కార్యదర్శి శ్వేత కుల్దే, సీనియర్ సభ్యులు సరితరాయ్, అనుపమ ఆగర్వాల్, చైన దుత్తాలు తెలిపారు.

# నూతన సర్పంచ్‌లకు సన్మానం

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** జూలపల్లి మండలంలోని నూతన సర్పంచులను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. శనివారం రోజున జూలపల్లి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో నూతనంగా గ్రామపంచాయతీ సర్పంచులుగా బాధ్యతలు స్వీకరించిన పాఠకుల అనూష (జూలపల్లి), తొగరు శ్రీనివాస్, (పెద్దాపూర్) శనివారం రోజున మాజీ ఎమ్మెల్యే దాసరి క్యాంప్ ఆఫీస్ లోమర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులను మర్యాదపూర్వకంగా ఆహ్వానించి శాలువాలతో సన్మానించి వారికి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూబిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించిన గ్రామ ప్రజలకు, నాయకులకు, పార్టీ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు నమ్మకం ఉంచి ప్రముఖ బాధ్యతలు అప్పగించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ, గ్రామాభివృద్ధి పట్ల నిబద్ధతతో పనిచేయాలని సర్పంచ్ మరియు పాలకవర్గాలకు సూచించారు. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవ చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్,అనిల్,శ్రీనివాస్, నాయకులు ఉన్నారు.



## ఉచిత వైద్య శిబిరం

**ప్రజాపక్షం/కన్నాయిగూడెం:**నేడు మండలంలోని తుపాకులగూడెంలో దంత వైద్యులు డాక్టర్ సుస్మిత మాడిశెట్టి, ఎండిఎస్, ఎస్ఆర్(ఉస్మానియా) డాక్టర్ తోట నాగరాజు ఎండిఎస్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ వద్ద ఉచిత దంత వైద్య శిభిరం నిర్వహించబడునని కావున తుపాకులగూడెం గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తుపాకులగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ స్వప్న ప్రేమ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## విద్యార్థులకు నియామక పత్రాల అందజేత



**ప్రజాపక్షం/ములుగు:**జిల్లాలోని టాస్క్‌ఫోర్స్ శిక్షణ కేంద్రం ద్వారా తుది దశ మూల్యాంకనంలో ఎంపికైన 12 మంది విద్యార్థులకు శనివారం జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి తన ఛాంబర్‌లో టెలిఫెర్ఫార్మెన్స్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ సంస్థ నుండి జారీ చేసిన నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో జిల్లాలోని టాస్క్ ములుగు రీజినల్ సెంటర్‌లో టెలిపెర్మార్మెన్స్ ఇండియా, ప్రయివేట్ లిమిటెడ్ సంస్థ సహకారంతో డిసెంబర్ 1, 2025న ప్లేస్‌మెంట్ డ్రైవ్ విజయవంతంగా నిర్వహించబడిందని తెలిపారు. ఈ డ్రైవ్‌లో మొత్తం 60 మంది విద్యార్థులు పాల్గొనగా, మొదటి దశ స్క్రీనింగ్ అనంతరం 22 మంది విద్యార్థులు రెండవ దశకు ఎంపికై, వారికి సంస్థ ద్వారా ఒక వారం పాటు శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్, ములుగు రీజినల్ సెంటర్ మురళీ కృష్ణ, ఎంపికైన 12 మంది విద్యార్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో రక్తదానం చేసిన పోలీస్ కానిస్టేబుల్



**ప్రజాపక్షం/హనుమకొండ :** విశ్వాస్ హాస్పిటల్ హనుమకొండలో చంద్రయ్య అనే పేషెంట్ కు అత్యవసరంగా ఓ నెగిటివ్ బ్లడ్ అవసరం ఉండగా వరంగల్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో సిటీ గార్డ్ లో పని చేస్తున్న తొర్రూరు గ్రామం పాలకుర్తి,మండలం, జనగాం జిల్లాకు చెందిన చిలువేరు కృష్ణమూర్తి మల్లమ్మ దంపతుల ద్వితీయ కుమారుడు ఏ.ఆర్ 2009 బ్యాచ్ కానిస్టేబుల్ చిలువేరు మహేందర్ యాదవ్ కి సమాచారం ఇవ్వగానే, చిలువేరు మహేందర్ యాదవ్ వెంటనే స్పందించి జీవన్ వాలంటరీ బ్లడ్ సెంటర్ హనుమకొండలో 18వ సారీ ఓ నెగిటివ్ బ్లడ్ డొనేషన్ చేయడం జరిగింది.

## దుర్గమ్మ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సర్పంచ్ రాధ

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** ఎన్నికలలో ఇచ్చిన హామీలో భాగంగా మండలంలోని పెద్దతండాలో సర్పంచ్ గుగులోతు రాధ కొక్య నాయక్ సొంత ఖర్చుతో దంతాల తండా, కొత్తతండాలో దుర్గమ్మ గుడి నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు.



మాజీ ఎంపీటీసీ ఆశాజ్యోతి, భగవాన్, చంద్రభాన్, పవన్‌రామ్‌సింగ్, సందీప్, రవి, రమేష్, చందర్, రాజు, వీరన్న, పూజారి రాజాలు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్‌లో మెరుగైన ఫలితాలు సాధించాలి

### అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి



**ప్రజాపక్షం/ములుగు:** జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలో మెరుగైన ఫలితాలు సాధించాలని, ప్రతి ఒక్క విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా పనిచేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలో ప్రిన్సిపల్, సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ఆయా కళాశాల వారిగా గత ఏడాది, ఈ ఏడాది ఇప్పటి వరకు జరిగిన పరీక్షల ఫలితాలపై సమీక్ష నిర్వహించి ఎదురైన సమస్యల గురించి ప్రిన్సిపాల్‌లతో ఆరా తీశారు. ప్రిన్సిపాల్, అధ్యాపకులు విద్యార్థులు అన్ని సబ్జెక్టులపైన ఎక్కువ ఏకాగ్రత పెట్టాలని కఠిన సబ్జెక్టు పైన ఎక్కువ ఏకాగ్రత పెట్టాలని కఠిన సబ్జెక్టు మీద ఎక్కువ ఫోకస్ పెట్టి చదివించాలన్నారు. జనవరి, ఫిబ్రవరి నెలలో బోర్డు పరీక్షల వరకు 50 రోజుల యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని పిల్లలకు ప్రత్యేక తరగతులు పెట్టాలని ప్రతి ఒక్కరు ఉత్తీర్ణత కావాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థిలను ప్రోత్సహించి చదువులో మంచి ఉత్తీర్ణత సాధిస్తే వచ్చే ఏడాది ఎక్కువ మొత్తంలో కళాశాలలో అడ్మిషన్లు వస్తాయని అది దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు పనిచేయాలని ఆదేశించారు. ప్రిన్సిపాల్, అధ్యాపకులు విధులు సక్రమంగా నిర్వహించాలని, విద్యార్థులకు మంచి చదువు క్రమశిక్షణ నేర్పించి వారు ఉన్నత శిఖరాలకు చేరుకునేలా తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి డి చంద్రకళ, ఆయా కళాశాలలో ప్రిన్సిపాల్స్, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర పశు ఆరోగ్య సంరక్షణకు నట్టల నివారణ కార్యక్రమం



**ప్రజాపక్షం/జనగామ :** పాడిపంటలతోపాటు పశు సంపద కూడా ముఖ్యమని, గొర్రెలు, మేకల పెంపకందారుల వారి జీవాలకు తప్పనిసరిగా నట్టల నివారణ మందు తాగించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో గొర్రెలు, మేకలు మొత్తం 625160 ఉన్నాయని ఇప్పటి వకు 70 క్యాంపులను నిర్వహించి ఇప్పటి వరకు 1543 రైతులకు చెందిన 198504 గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందుని పంపిణి చేశామన్నారు. జీవాలు ఆరోగ్యంగా ఉండేందుకు నట్టల మందు ఉపయోగపడుతుందని, జీర్ణక్రియ మెరుగుపరుస్తుందని తెలిపారు. జీవాలకు వ్యాధి సోకిన తర్వాత కాకుండా ముందే పశువైద్యాధికారుల సలహాలు, సూచనలు పాటించి నివారణ చర్యలు తీసుకోవాలన్నారు.

## పడమటి కేశ్వాపూర్‌లో తీరనున్న నీటి కష్టాలు

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని పడమటి కేశ్వాపూర్ గ్రామంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేరుస్తూ గ్రామంలో నీటి ఎద్దడిని నివారించేందుకు నూతన సర్పంచ్ ఎర్రోళ్ల విజయ సోములు తీసుకున్న చొరవతో పడమటి కేశ్వాపూర్ గ్రామంలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. వివరాల్లోకి వెళ్తే గత ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామస్థులకు ఇచ్చిన హామీ మేరకు శనివారం గ్రామంలో మూడు కొత్త బోర్లు వేయించడం జరిగింది. ఇందులో రెండు బోర్లు విజయవంతంగా పడడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సమస్యలే తన సమస్యలుగా పదవిలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన మాట తప్పకుండా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న సర్పంచ్ పనితీరుపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు చల్ల శ్రీనివాస్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు తిరుపతిరెడ్డి, ఉప సర్పంచ్ నరేందర్, వార్డు మెంబర్లు, నాయకులు గోపాల్, మహాదేవ్, వేణు, రమేష్, హరీష్, ఐలయ్య, వెంకటేష్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# నడవండి, ఆరోగ్యాన్ని పరిరక్షించుకోండి

### త్రివర్ణ పార్క్ అభివృద్ధి కమిటీ చైర్మన్ బి అజయ్ సారధి రెడ్డి



**ప్రజాపక్షం/మహబూబాబాద్:** మహబూబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు ఇందిరా గ్రౌండ్‌లో గల త్రివర్ణ పార్క్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ ఎస్ వి ఎల్ ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజయ్ కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన త్రివర్ణ పార్క్ అభివృద్ధి కమిటీ చైర్మన్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజు నడవడం ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని అన్నారు. వ్యాయామం ద్వారా మానసిక ఉల్లాసం ఉత్సాహం ఉంటుందని సమాజంలో రోజురోజుకు పెరుగుతున్న ఆరోగ్య సమస్యలను పరిరక్షించుకోవాలంటే ప్రతిరోజు నడవాలి అని వాకింగ్ ద్వారా వివిధ రకాల అనారోగ్య సమస్యలు రాకుండా మనిషి స్వేచ్ఛగా జీవించేలా ఆరోగ్యం సహకరిస్తుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గతంలో త్రివర్ణ పార్క్ కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు తమ స్వార్థానికి కబ్జా చేయాలని చూస్తే దాన్ని పరిరక్షించి త్రివర్ణ పార్కుగా నామకరణం చేసి 50 లక్షలు వెచ్చించి అభివృద్ధి చేశామని అజయ్‌సారథిరెడ్డి తెలిపారు. భవిష్యత్తులో త్రివర్ణ పార్క్ అభివృద్ధికి తన వంతు కృషి ఎప్పుడు ఉంటుందని సభ్యులందరూ సమాజ సేవకు తమ వంతు కృషి చేయాలని ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి పార్కు అభివృద్ధి మరియు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ముందుకు వెళతానని ఆయన తెలిపారు ఈ సందర్భంగా పార్కు కబ్జా కాకుండా 50లక్షలు వెచ్చించి అభివృద్ధి చేసి కాపాడిన బి అజయ్ సారధిరెడ్డిని వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం ఇటీవల అవార్డు అందుకున్న నాళ్ళ ప్రకాష్ ని సన్మానించారు అలాగే సీనియర్ వాకర్స్ అందరినీ సన్మానించారు. ఈ కార్యక్రమానికి విజయ్ కుమార్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో రఫీ, నాళ్ళ ప్రకాష్, మాజీ ఎంపీటీసీ ముత్యం వెంకన్న, కొలగాని వెంకన్న ,సుభాష్ గౌడ్, జానీ, లింగారెడ్డి,సత్య నారాయణ, సాధిక్, గసికంటే వెంకన్న, ప్రభాకర్, చారీ, బషీర్, విజయ్, సునీల్, అశోక్, బెజ్జం రమేష్, సూరయ్య, నర్సింహా రావు, రాములు, నర్సయ్య, పెరుగు కుమార్, వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల పట్టా భూమిలో అక్రమ కట్టడాలు ఆపాలి

### డోలు దెబ్బ రాష్ట్ర నాయకుడు ఈసం యాదయ్య



**ప్రజాపక్షం/మంగపేట:** మండలంలో గంపోని గూడెంలో గ్రోమోర్ సెంటర్ వద్దా ట్రైబల్ కోర్ట్ ఎల్టీఆర్ నోటీసులు ఇచ్చిన పట్టించుకోకుండా గిరిజనులను బెదిరిస్తూ భయపెడుతూ దౌర్జన్యంగా గిరిజనుల పట్టా భూమిలో అక్రమ కట్టడాలు కడుతున్న మహమ్మద్ హుస్సేన్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిట్ కేసు నమోదు చేసి అక్రమ కట్టడాలను నిలుపుదల చేయాలని మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర నాయకులు ఈసం యాదయ్య డిమాండ్ చేశారు. మండలం లోని పద్మార్ రెవెన్యూ గ్రామంలో ఆదివాసి గిరిజన తెగకు చెందిన ముక్తి పాపయ్య తండ్రి పొట్టి పేరు మీద ఉన్న సర్వేనెంబర్ 95,96 లో 2.30 గుంటల పట్టా భూమిలో మహమ్మద్ హుస్సేన్ అనే గిరిజనేతరులు అక్రమంగా ఆక్రమించుకొని గిరిజన చట్టాలు 1/59, 1/70, పెసా ఎల్టిఆర్ చట్టాలకు విరుద్ధంగా వ్యతిరేకంగా గిరిజనుల పట్టా భూములను ఆక్రమించుకొని అక్రమంగా కడుతున్న ఇంటి నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఇట్టి గిరిజనేతరులు చేపడుతున్న భవన నిర్మాణం స్థలాన్ని పరిశీలించి గిరిజనులదే పట్టా భూమి అని డాక్యుమెంట్ తో సహా మొత్తం చూడడం జరిగింది. పూర్తిగా గిరిజనుల పట్టా భూమి అన్ని నిర్ధారించడం జరిగింది. ఇది ఎట్టి పరిస్థితుల్లో గిరిజనులకే చందాల్సిన భూమి ట్రైబల్ కోర్ట్ ఎల్టీఆర్ నోటీసు ఉన్నప్పటికీ గిరిజనుల చట్టాలకు విరుద్ధంగా అక్రమంగా నిన్న స్లాబ్ పోయడం జరిగింది. ఇట్టి గిరిజనేతరుల అక్రమ కట్టడాన్ని నిలుపుదల చేయాలని ఆదివాసి సంఘాలుగా డిమాండ్ చేస్తున్నాం. అదే విధంగా గిరిజనుల పట్టా భూమి గిరిజనులకు ఇప్పించాలని జిల్లా కలెక్టర్ ఐటిడిఏ పిఓ మండల తహాహసిల్దార్ ను కోరిన మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ కమిటీ తరుపున డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో మన్యసీమ మండల అధ్యక్షుడు తాటి నాగరాజు, తోలేం నరసింహారావు, గొప్ప చంద్రకాంత్, అన్నెబోయిన సమ్మయ్య, తోలేం సుధాకర్, చాదా హరి, చీమల నాగభూషణం, జోగా బాబు, మన్య సీమ, జిల్లా మహిళా నాయకులు ఇరుప అరుణ తోలేం సౌమ్య ముక్తి రవి రాములు లక్ష్మి పాపారావు పాల్గొన్నారు.

## నేడు ప్రారంభానికి ముస్తాబైన సిపిఐ 100 ఏండ్ల పైలాన్





**ప్రజాపక్షం/భూపాలపల్లి :** నేడు జిల్లా కేంద్రంలో సిపిఐ 100 సంవత్సరాల ఆవిర్భావ వేడుకల సందర్భంగా స్థానిక బస్టాండ్ ఆవరణంలో నూతనంగా నిర్మించిన సిపిఐ శతవసంతాల పైలాన్ ఆవిష్కరణకు అన్ని హంగులతో సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. ఈ పైలాన్ సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో సిపిఐ 100 సంవత్సరాల సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనం నేని సాంబ శివరావు ఆవిష్కరించనున్నారు. ఈ పైలాన్ నిర్మాణ వేడుకలను సిపిఐ జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ మోటపలుకుల రమేష్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గురిచేపల్లి సుధాకర్ రెడ్డి, ఎఐటియుసి వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ పైలాన్ ఏర్పట్ల పనులను పరిశీలించారు.

## రాష్ట్రకథ శివిర్‌కు ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని అనుజ్ఞ

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండలకేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థిని మనుజ్ఞ గుజరాత్‌లోని రాజ్‌కోట్ లో శ్రీ వేదిక్ మిషన్ ట్రస్ట్ ప్రన్ల్పా ఆధ్వర్యంలో జరిగే రాష్ట్రకథ శివిర్‌కు ఎంపికైనట్లు పాఠశాల ఉపాధ్యాయుడు మద్క మధు తెలిపారు..ఈ సందర్భంగా ఈ నెల 27 నుండి 4 వరకు రాజ్‌కోట్‌లో జరిగే వివిధ కార్యక్రమాల్లో శిక్షణ పోందుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థిని వసంత మనుజ్ఞ ఎంపికవ్వడం పట్ల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.తనను ఎంపిక చేసిన తెలంగాణ విద్యాశాఖకు,భూపాలపల్లి జిల్లా విద్యాధికారి రాజేందర్,సైన్స్ అధికారి బి స్వామి,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి,ఉపాధ్యాయ బృందానికి విద్యార్థిని వసంత అనుజ్ఞ తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## వేంకటేశ్వర స్వామికి బంగారు కవచాల సమర్పణ



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంజూరు నగర్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు తమ భక్తిని చాటుకున్నారు. స్వామివారి ఉత్సవ మూర్తులకు భక్తులు భవానంద రెడ్డి జ్యోతి దంపతులు బంగారు కవచాలను విరాళంగా ఆలయ ధర్మకర్తలు గండ్ర జ్యోతి వెంకట రమణా రెడ్డికి అందచేశారు. స్వామివారి సేవలో భాగంగా ఈ విరాళం అందజేసిన దాతలను ఆలయ కమిటీ వారు అభినందించారు. స్వామివారి సేవలో భక్తులు భాగస్వాములు కావడం సంతోషకరమని, దాతల కుటుంబానికి స్వామివారి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు మరియు స్థానిక భక్తులు పాల్గొన్నారు.

## టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర సదస్సు, కమిటీ సమావేశాలు

**ప్రజాపక్షం/జనగామ :** ఈ నెల 28, 29వ తేదీలలో నిర్వహించే టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర సదస్సు, కమిటి సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి చంద్రశేఖర్ రావు, ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు.